## సుప్రీం దెబ్బతో... దారికి వచ్చిన పతంజలి

(మొదటిపేజీ తరువాయి)

సుప్రీంకోర్టు ఇప్పటికే అక్షింతలు వేసింది. ఆ తరవాత రామ్‌దేవ్ బాబాతో పాటు ఆచార్య బాలకృష్ణ స్పందించారు. కోర్టుకు క్షమాపణలు చెప్పారు. అయితే పేపర్లలో పతంజలి ప్రకటనలు ఏ సైజ్‌లో అయితే వేస్తారో అదే సైజ్‌లో క్షమాపణలు చెబుతూ ప్రకటనలు వేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ మేరకు ఇప్పటికే ఓ రోజు యాడ్స్ వేసిన పతంజలి వరుసగా రెండోరోజూ ప్రకటన ఇచ్చింది. తప్పుదోవ పట్టించే ప్రకటనలు చేసినందుకు అందరినీ క్షమాపణలు కోరుతున్నట్టు అందులో పేర్కొంది. 'ఇప్పటి వరకూ మా ప్రకటనల్లో వచ్చిన తప్పులకు క్షమాపణలు కోరుతున్నాను. ఇలాంటి పొరపాటు మళ్లీ జరగకుండా జాగ్రత్తపడతాం. ఇకపై నిబద్ధతగా ఉంటాం అని పతంజలి ప్రకటించారు. సుప్రీంకోర్టు దెబ్బకి దిగొచ్చిన పతంజలి, క్షమాపణలు కోరుతూ న్యూస్‌పేపర్‌లలో భారీ ప్రకటనలు చేసింది. అంతకు ముందు సుప్రీంకోర్టు పతంజలిపై దాఖలైన పిటిషన్‌పై విచారణ జరిపింది. పతంజలి ఉత్పత్తులపై న్యూస్ పేపర్‌లలో భారీ ఎత్తున ప్రకటనలు ఇస్తున్న విషయాన్ని ప్రస్తావించింది. క్షమాపణలు కూడా అదే స్థాయిలో చెప్పాలని స్పష్టం చేసింది. జస్టిస్ హిమా కోహ్లీ, జస్టిస్ అహ్‌సనుద్దీన్ అమానుల్లాతో కూడిన ధర్మాసనానికి రామ్‌దేవ్ బాబా వివరణ ఇచ్చారు. దాదాపు 67 వార్తా పత్రికల్లో క్షమాపణలు కోరుతూ ప్రకటనలు ఇచ్చినట్టు వెల్లడించారు. వీటి కోసం తమ సంస్థ రూ.10 లక్షలు ఖర్చు చేసినట్టు తెలిపారు. అయితే క్షమాపణలు చెప్పిన తీరునీ తప్పుబట్టింది కోర్టు. 'వీరిరు ఇచ్చిన ప్రకటనల సైజ్‌ని మార్చి మాకు చూపించకండి. వాటిని ఏ సైజ్‌లో ప్రింట్ చేయించారో చెప్పండి. ఇంత చిన్నగా ఉంటే మైక్రోస్కోప్‌లు పెట్టుకుని చూడాలా కేవలం పేపర్‌విరీద కనిపిస్తే చాలదు. అందరికీ కనిపించాలని ఆదేశించింది.

## కుల గణనపై కాంగ్రెస్ తొలి సంతకం

(మొదటిపేజీ తరువాయి)

రేపుతోంది. ప్రజల సంపద, నగల్ని దోచుకుని అందరికీ పునఃపంపిణీ చేస్తామని కాంగ్రెస్ మేనిఫెస్టో చెబుతోందంటూ ప్రధానమంత్రి మోదీ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఈ క్రమంలోనే కాంగ్రెస్ నేత శామ్ పిట్రోడా చేసిన వ్యాఖ్యలు కూడా మోదీ విమర్శలకు దగ్గరగా ఉన్నాయనే అభిప్రాయానికి తావిచ్చింది. అమెరికాలో వారసత్వ పన్ను ఉందని, ఆ ప్రకారం ఒక వ్యక్తి మరణం తర్వాత ఆయన సంపదనలో సుమారు 45 శాతం మాత్రమే వారసులకు వెళ్తుందని, తక్కిన 55 శాతం ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని, ఇది తనకు న్యాయంగానే అనిపిస్తోందని పిట్రోడా వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో 'సంపద సర్వే' హామీపై కాంగ్రెస్ వివరణ ఇచ్చింది. ఢిల్లీలో జరిగిన పార్టీ సామాజిక న్యాయ సమ్మేళన్ కార్యక్రమంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ, సామాజికఆర్థిక సర్వేతో కూడిన కులగణనకు ఎందుకు బీజేపీ వారు భయపడుతున్నారని ప్రశ్నించారు. సర్వేతో అసలు సమస్య ఎంటో, ఎక్కడుందో తెలుస్తుందని అన్నారు. 90 శాతం భారతీయులకు అన్యాయం జరిగిందని, దీన్ని సరిచేయాలని తాను చెప్పినప్పటి నుంచి ప్రధాని, బీజేపీ తనపై దాడి మొదలుపెట్టినట్టు చెప్పారు. కచ్చితంగా తమది రివల్యూషనరీ మేనిఫెస్టో అని రాహుల్ స్పష్టం చేశారు.

## జగన్ ఏలుబడిలో... 160 దేవాలయాలపై దాడులు

**విజయనగరం ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** జగన్ పాలనలో దేవాలయాలకు రక్షణ లేకుండా పోయిందని తెదేపా అధినేత చంద్రబాబు మండిపడ్డారు. జగన్ ఉత్తరాంధ్ర ద్రోహిగా మిగిలారని ఆగ్రహం వ్యక్తం చేశారు. యువతకు 20లక్షల ఉద్యోగాలు ఇస్తాం అధికారంలో వచ్చిన వెంటనే మెగా డీఎస్సీపైనే తొలి సంతకం చేస్తానని హామీ ఇచ్చారు. విజయనగరం జిల్లా నెల్లిమర్లలో తెదేపా, జనసేన నిర్వహించిన ఉమ్మడి ప్రచార సభలో చంద్రబాబు మాట్లాడారు. రూ.4వేలు చొప్పున వృద్ధాప్య పింఛను ప్రతి నెలా ఒకటో తేదీన ఇంటి వద్దే అందిస్తామని ప్రకటించారు. ఎన్నికలు వచ్చిన ప్రతిసారీ ఏదో ఒక నాటకం ఆడటం జగన్‌కు అలవాటుగా మారిందని, ఈసారి గులకరాయి డ్రామా ఆడుతున్నారని ఎద్దేవా చేశారు. నెల్లిమర్లలో కొండలన్నీ వైకాపా అనకొండ మింగిసింది. మేం వచ్చిన వెంటనే ఉత్తరాంధ్ర, సుజల స్రవంతి పూర్తి చేస్తాం. అతిపెద్ద ఇండస్ట్రియల్ హబ్‌గా ఈ ప్రాంతం తయారవుతుంది. మా సభలకు వస్తున్న స్పందన చూసి వైకాపా నేతల్లో ఆందోళన మొదల్కెంది. ఎన్ని ప్రలోభాలకు గురిచేసినా వైకాపా నేతలకు డిపాజిట్లు రావు. వైకాపా పాలనలో 160 దేవాలయాలపై దాడులు చేశారు. ఈ ఐదేళ్లలో ఉత్తరాంధ్రకు ఒక్క ప్రాజెక్టు తెచ్చారా ఒక్క సాగునీటి ప్రాజెక్టు పూర్తి చేశారా ఉత్తరాంధ్ర బాగు కోసమే భోగాపురం విమానాశ్రయం తెచ్చాం. తాము అధికారంలోకి వస్తే చేపట్టనున్న అభివృద్ధి పనులను, అమలు చేయనున్న సంక్షేమ పథకాలను వెల్లడిరచారు. ప్రభుత్వ ఉద్యోగులు చాలా నష్టపో యారు. వారిని లిక్కర్ షాపుల్లో కాపలాపెట్టారు. బదిలీలు కూడా సక్రమంగా చేపట్టలేదని చంద్రబాబు పేర్కొన్నారు.

## జగన్‌కు ఉరిశిక్ష వేయాలన్న బొత్స

(మొదటిపేజీ తరువాయి)

జగన్‌పై విమర్శలు గుప్పించారు. ఇదే బొత్స సత్యనారాయణ రాజశేఖర్ రెడ్డిని తాగుబోతు అని తిట్టారు. ఇదే బొత్స సత్యనారాయణ జగన్మోహన్ రెడ్డికి ఉరి శిక్ష వేయాలని కూడా అన్నారు. ఆఖరికి వైఎస్ రాజశేఖర్ రెడ్డి భార్య విజయమ్మను కూడా బొత్స అనేక మాటలు అన్నారన్నారు. అలాంటి బొత్స. ఇప్పుడు జగన్మోహన్ రెడ్డికి నాన్నలాంటి వారయ్యారని మండిపడ్డారు. ఒక్క బొత్స మాత్రమే కాదని ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి మంత్రి వర్గంలో వైఎస్ఆర్ ను అభిమానించే వారే లేరన్నారు. వైఎస్ పై అభిమానం ఉన్న వాళ్లు.. ఆయనను గౌరవించేవారు కేబినెట్ లో లేరన్నారు. మంత్రులు అందరూ రాజశేఖర్ రెడ్డిని తిట్టిన వాళ్లేనన్నారు. వైఎస్ ను తిట్టిన వాళ్లే మంత్రులుగా ఉన్నారన్నారు. జగన్ కోసం పని చేసిన వాళ్లు ఆయనకు ఏవిరీ కారని కానీ బొత్స లాంటి వాళ్లు మాత్రం తండి సమానులయ్యారని షర్మిల ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ కోసం మూడు వేల కిలోవిరీటర్ల పాదయాత్ర చేసిన వారు. గొడ్డలి పోట్లకు గురైన వారు ఆయనకు ఏవిరీ కావడం లేదన్నారు. అసలు వైఎస్ఆర్ అనే పేరులోనే వైఎస్ఆర్ లేదన్నారు. వై అంటే సుబ్బారెడ్డి, ఎస్ అంటే సాయిరెడ్డి, ఆర్ అంటే సజ్జల రామకృష్ణారెడ్డి అని గుర్తు చేశారు. మరి వైఎస్ఆర్‌లో వైఎస్ఆర్ ఎక్కడున్నారని ప్రశ్నించారు. వైఎస్సార్‌ను తిట్టిన వాళ్ళకే జగన్ పెద్దపీట వేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీళ్ళందరూ తండ్రులు,అక్కలు,చెల్లెల్లు అంటూ సెటైర్ విసిరారు. నిజంగా ఆయన కోసం పని చేసిన వాళ్ళు ఈయనకు ఏవిరీకారన్నారు. ఆయన కోసం పాదయాత్రలు చేసిన వాళ్ళు ఏవిరీకారని చెప్పుకొచ్చారు. వైఎస్సార్ కోసం పని చేసి గొడ్డలి పోటుకు గురైన వాళ్ళు ఏమి కారని తెలిపారు. జగన్ గారు ఇక్కడకు వచ్చారట. హావిరీలు ఇచ్చారట. చెక్ డ్యాంలు కట్టి లక్ష ఎకరాలకు సాగునీరు ఇస్తామన్నారట. 100 పడకల ఆసుపత్రి అన్నారట. అక్వా రైతుల కోసం ఆక్వా పార్క్ అన్నాడు. ఇంటింటికీ కుళాయి కనెక్షన్ ఇస్తామని చెప్పారట. షిప్పింగ్ హార్బర్ కడతాం అన్నాడు. ఇచ్చిన ఒక్క హావిరీ నెరవేర్చలేదు' అంటూ వైఎస్ షర్మిలా రెడ్డి విమర్శలు గుప్పించారు.

# నేను పక్కకు జరగంగానే... కరెంటు నీళ్లు మాయం

(మొదటిపేజీ తరువాయి)

సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు నిప్పులు చెరిగాయి. బస్‌యాత్రలో భాగంగా బుధవారం సాయంత్రం మిర్యాలగూడలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రోజు పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మళ్లీ విరీ దర్శనానికి రావడం జరిగింది. ఏం జరుగుతుంది ఈ రాష్ట్రంలో. నాలుగైదు నెలల కిందట ధీమాగా ఉన్న రైతు ఈ రోజు దిగాలుపడి చాలా బాధలో ఉన్నాడు. ఆ నాడు నేను నీళ్ల కోసం,

నిధుల కోసం, కరెంటు కోసం, మన ప్రజల కోసం ఉద్యమిస్తే.. 15 సంవత్సరాల పోరాటం తర్వాత బ్రహ్మాండంగా మనం తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాం' అన్నారు. ఆ నాటి నుంచి ఈనాటి వరకు మన పోరాటం నీళ్లు. తెలంగాణ బతుకే నీళ్లపై పోరాటం. ఈ జిల్లాల్లో మంత్రులున్నారు. ఇరిగేషన్ మినిస్టర్ స్వయంగా ఇక్కడ ఉన్నడు. వీళ్లు దద్దమ్మల్లా పోయి నాగార్జునసాగర్ కట్టపై కేంద్రానికి, కేఆర్ఎంబీకి అప్పగించారు. విరీరంతా కళ్లారా చూశారు. విరీ అందరినీ నేను ఒకటే కోరుతున్నా. 1956 నుంచి ఈ నాటి వరకు మనకు శత్రువే కాంగ్రెస్ పార్టీ. 56వ సంవత్సరంలో ఏపీలో కలిపి 58 సంవత్సరాలు అనేక రకాలుగా గోసపెట్టిందే కాంగ్రెస్ పార్టీ. మొన్న ఎన్నికల్లో అడ్డగోలు హావిరీలు ఇచ్చింది. నోటికి మొక్కాలి అన్ని హావిరీలు ఇచ్చారు. 420 హావిరీలు ఇచ్చి సక్కగా ఉన్న తెలంగాణలో ఉడుముల్లా సొచ్చి మనకు అవస్థలు తెచ్చిపెడుతున్నారు. రైతుబంధు కావాలని రైతులు అడిగితే చెప్పుతోని కొడుతా అని ఒక మంత్రి మాట్లాడుతున్నడు. చెప్పులు విరీకే లేవు రైతులకు కూడా ఉంటయ్, వాళ్ల చెప్పులు చాలా బందబస్తుగా ఉంటయ్ అని నేను చెప్పిన' అంటూ గుర్తు చేశారు కేసీఆర్. బీఆర్ఎస్ పాలనలో తెలంగాణలో 18 పంటలకు



ఏమాత్రం వెనుకాముందు కాకుండా బ్రహ్మాండంగా సాగర్ ఆయకట్టంతా నీళ్లిచ్చి బంగారు పంటలు పండించాం. ఇవాళ ఈ రోజు ఏమైంది సాగర్‌లో నీళ్లు ఉండే.. ఇవ్వగలిగే అవకాశం ఉండే. ఈ దద్దమ్మలకు దమ్ములేక.. ప్రాజెక్టును తీసుకుపోయి కేఆర్ఎంబీ చేతులో పెట్టి పంటలన్నీ ఎండబెట్టారు. తెలంగాణ వచ్చిన తర్వాత పంటలు ఎండినయంటే ఇదే మొదటిసారి. రైతుబంధులో ధగా.. రైతుబీమా ఉంటదో ఊడుతదో తెలియదు. బ్రహ్మాండంగా కేసీఆర్ ఉన్నన్ని రోజులు రెప్పపాటు పోని కరెంటు కటుక బంద్‌చేసినట్లే మాయమైంది. ఎక్కడికి పోయింది కరెంటు ఏమైంది కరెంటుకు వీళ్లు కొత్తగా గడ్డపారలు పట్టి తవ్వి పని చేయాల్సిన అవసరం లేకున్నా కేసీఆర్ తొమ్మిదేళ్లు ఇచ్చిన కరెంటును కూడా నడిపించలేని అసమర్థులు రాజ్యమేలుతున్నరు. కరెంటు ఎందుకు ఆగమవుతుంది' అంటూ రేవంత్ సర్కారును కేసీఆర్ ప్రశ్నించారు.

# కూటమి గెలిస్తే... ఏడాదికో ప్రధాని

**భోపాల్ ఏప్రిల్ 24(నిఘా న్యూస్):** 'ఇండియా' కూటమి తరఫున ప్రధానమంత్రి అభ్యర్థి ఎవరనేది తేలక పోవడంతో ఏడాదికి ఒకరిని ప్రధాన మంత్రి చేసే ఆలోచనలో ప్రస్తుతం విపక్ష కూటమి ఉన్నట్టు తెలుస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎద్దేవా చేశారు. మధ్యప్రదేశ్ లోని బేతుల్‌లో బుధవారం ఎన్నికల ర్యాలీలో ప్రధాని మాట్లాడారు. ప్రధాని కుర్చీలో ఏడాదికో ప్రధానిని నిలపాలనే ఆలోచనలో ఇండియా కూటమి ఉన్నట్టు కథనాలు వస్తున్నాయన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత 100 రోజుల్లో చేయాల్సిన పనులపై తాను కసరత్తు చేస్తుంటే, విపక్ష కూటమికి ప్రధాని అభ్యర్థిని కూడా ప్రకటించ లేకపోయిందన్నారు.

ఇండియా' కూటమి ప్రధానమంత్రి అభ్యర్థి ఎవరనేది దేశానికి తెలియాలి. మావైపు నుంచి



పదేళ్ల ట్రాక్ రికార్డుతో మోదీ విరీ ముందే ఉన్నారు. విపక్షాలు పీఎం ఫేస్ కోసం వెతికి ఒక్కరినీ ఎంచుకోలేకపోయాయి. ఏడాదికో ఒకరిని ప్రధానిని చేసే ఆలోచన జరుగుతోందని విరీడియాలో ఇప్పుడు కథనాలు వస్తున్నాయి.

అంటే ఐదేళ్లలో ఐదుగురు ప్రధానులు అవుతారు. అప్పుడు దేశానికి ఏం జరుగుతుంది అని మోదీ ప్రశ్నించారు. 'ఇండియా' కూటమి పీఎం ఫార్ములాపై మోదీ మరింత లోతుగా మాట్లాడుతూ ఏడాదికో ప్రధాని ఫార్ములా అంటే ప్రధాని కుర్చీని వేలానికి పెట్టడమే అవుతుందన్నారు. 'ఒక వ్యక్తి కుర్చీలో కూర్చుంటారు. ఆయన ఏడాది పదవీకాలం పూర్తయ్యేంత వరకూ తగ్గిన నలుగురు వేచిచూస్తుంటారు. ఇది చాలా భయానక ప్రతిపాదన. దేశాన్ని ధ్వంసం చేస్తుంది. ఇందవల్ల విరీ స్వప్నాలు చెల్లాచెదురవుతాయని ర్యాలీకి హాజరైన ప్రజానీకాన్ని ఉద్దేశించి మోదీ అన్నారు. ఈనెల 26వ తేదీన లోక్‌సభ ఎన్నికల రెండో విడత పోలింగ్ జరుగనుంది. బుధవారం సాయంత్రంతో ఈ విడత పోలింగ్ ప్రచారానికి తెరపడిరది.

# కాళేశ్వరం అద్భుతాన్ని... కలిసి చూద్దాం రండి

(మొదటిపేజీ తరువాయి)

పార్టీలోకి తానే ఆహ్వానించానని రేవంత్ రెడ్డి సభాముఖంగా ప్రకటించారు. చదువుకున్న కడియం కావ్యను అభ్యర్థిగా ప్రకటించానని స్పష్టం చేశారు. హన్మకొండలో జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. తెలంగాణకు రెండో రాజధానిగా వరంగల్ కు అన్ని అర్హతలు ఉన్నాయన్నారు. వరంగల్ పట్టణానికి ఔటర్ రింగ్ రోడ్డుతోపాటు అంతర్జాతీయ ఎయిర్ పోర్టును నిర్మిస్తామని హావిరీనిచ్చారు. హైదరాబాద్ తోపాటు వరంగల్ ను అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చేలా నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తామన్నారు. మడికొండలో నిర్వహించిన కాంగ్రెస్ జనజాతర సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కడియం శ్రీహరి దగ్గర కోట్ల రూపాయలు చూసి ఎంపీ టికెట్ ఇవ్వలేదు ఆయన నిజాయితీని చూసి ఇచ్చామన్నారు. విరీ బిడ్డ కడియం కావ్యను ఆశీర్వదించి.. భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు కాంగ్రెస్ సర్కార్ కృషి చేస్తోందన్నారు. వరంగల్ పట్టణాన్ని



సుందరంగా అభివృద్ధి చేస్తాం. వరంగల్ పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను నిర్మిస్తాం. కాకతీయ యూనివర్సిటీని ప్రక్షాళన చేస్తాం. యూనివర్సిటీకి త్వరలోనే కొత్త వైస్ చాన్సలర్ ను నియమిస్తాం. వరంగల్ ఇండస్ట్రియల్ కారిడార్ ను తీసుకొచ్చి యువతకు ఉపాధి కల్పిస్తాం. కల్వకుంట్ల ఫ్యామిలీ నుంచి తెలంగాణకు విముక్తి కల్పించాలని అన్నారు. కేసీఆర్ చర్చకు అసెంబ్లీకి రమ్మంటే.. పారిపోతుండు. దమ్ముంటే కేసీఆర్ కాళేశ్వరంపై చర్చకు రావాలి. మేం కట్టిన ప్రాజెక్టులు ఎలా ఉన్నాయో, కాళేశ్వరం ఎలా ఉందో చర్చిద్దాం అన్నారు. మామా అల్లుళ్లు తోక తెగిన బల్లుల్లా ఎగిసిపడుతున్నారు. మోడీ, కేసీఆర్ నాణానికి బొమ్మ, బొరుసు లాంటి వారని రేవంత్ విమర్శించారు. ఇద్దరు కలిసి తెలంగాణకు అన్యాయం చేశారు. కేసీఆర్ రాష్ట్రాన్ని ఢిల్లీలో తాకట్టు పెట్టారు. మోదీ ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్నాడు పదేళ్లలో 20 కోట్ల ఉద్యోగాలు ఎక్కడని ప్రశ్నించారు. మోదీ యువతతోపాటు రైతులను మోసం చేశాడు నల్ల చట్టాలు తెచ్చి రైతులను ఇబ్బంది పెట్టాలని చూశాడు. దేశ సరిహద్దులో రైతులు పోరాటం చేసి మోదీ మెడలు వంచారు. రైతుల ఆదాయం పెంచుతా మని చెప్పి రైతులు పండించిన ధాన్యాన్ని కొనలేదు కాజీపేటకు సోనియా కోచ్ ఫ్యాక్టరీ ఇస్తే మోదీ మహారాష్ట్రకు తరలించుకు పోయా డు. మోదీ దేన్నీ వదలలేదు.. అన్నింటిపై పన్నులు వేశారు. బీజేపీ వాళ్లకు మత పిచ్చి పట్టుకుంది. అభివృద్ధిపై మాట్లాడకుండా బీజేపీ వాళ్లు మత చిచ్చు పెట్టి మూడోసారి గెలవాలని చూస్తున్నారు. వరంగల్ లో రెండు ఎంపీ సీట్లు కాంగ్రెస్ గెలవాలని, అందుకు సిద్ధమా అని అడిగారు.

# నేడు జగన్ నామినేషన్

**అమరావతి ఏప్రిల్ 24(నిఘా న్యూస్):** మొదట సిద్ధం సభలు. ఆ తర్వాత మేమంతా సిద్ధం పేరిట రాష్ట్రవ్యాప్త బస్సు యాత్ర. అది ముగిసే దశకు మూడో విడతలో బహిరంగ సభలు మొత్తంగా వైఎస్సార్సీపీలో ఫుల్ జోష్ కొనసాగుతోంది. పైగా మునుపెన్నడూ లేనంతంగా పొలిటికల్ ర్యాంప్ వాక్‌తో అదీ ఎన్నికల వేళ సరికొత్త ట్రెండ్ సెట్ చేశారు సీఎం జగన్. ఇప్పుడు నామినేషన్ వేసేందుకు ఆయన సిద్ధం అయ్యారు.

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గురువారం కడప జిల్లాలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా పులివెం దుల అసెంబ్లీ నియోజకవర్గంలో సీఎం జగన్ తన నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఉదయం గన్నవరం నుంచి బయలుదేరి సీఎం జగన్ ఉదయం 11 గంటల ప్రాంతంలో నామినేషన్ దాఖలు చేస్తారు. అంతకు ముందు పులివెందులలో వైఎస్సార్‌సీపీ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం జగన్ ప్రసంగిస్తారు.

# మత ఆధారిత గణనతో... దేశ భద్రతకు ముప్పు

(మొదటిపేజీ తరువాయి)

సమావేశంలో ఎన్డీయే కూటమి ఎంపీ అభ్యర్థి భరత్, ఎమ్మెల్యే అభ్యర్థి విష్ణుకుమార్ రాజులతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసేందుకు కూడా వైకాపా ప్రభుత్వం చర్యలు చేపట్టకపోవడం దురదృష్టకరమన్నారు. వైకాపా ప్రభుత్వం మొత్తం రూ. 13.50లక్షల కోట్ల అప్పులు చేసి రాష్ట్రంలోని ప్రతి వ్యక్తిపై రూ.2లక్షల రుణ భారం మోపింది. ఖజానా ఖాళీ చేసి పన్నుల భారం ప్రజల విరీద వేసింది. రాష్ట్రాన్ని, విశాఖను డ్రగ్స్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌గా మార్చిందని మండిపడ్డారు. ల్యాండ్, హ్యూమన్ ట్రాఫికింగ్, మైనింగ్ మాఫియాలు రాష్ట్రంలో స్వైర విహారం చేస్తున్నాయి. జగన్ ప్రభుత్వం అవినీతి ఆరోపణలతో పూర్తిగా కూరుకుపోయింది. ఎన్డీయే కూటమి అధికారంలోకి వస్తే రాష్ట్రంలో అభివృద్ధికి భరోసా కల్పిస్తుంది. కాంగ్రెస్ విస్మరించిన తెలుగు బిడ్డ పీవీ నరసింహారావుకు భారతరత్న ఇచ్చి తెలుగువారిపై ఉన్న గౌరవాన్ని ఎన్డీయే ప్రభుత్వం చాటి చెప్పింది. కాంగ్రెస్ మేనిఫెస్టోలో చేసిన వాగ్దానాలు సమాజాన్ని విడగొట్టేలా ఉన్నాయని ఆరోపించారు. ఇదే పార్టీ మతం పేరుతో దేశాన్ని విభజించిందని, అసలు బుజ్జగింపు రాజకీయాలనేవి ఆ పార్టీ డీఎన్ఏలోనే ఉన్నాయని రాజ్‌నాథ్ ధ్వజమెత్తారు. గతంలోని అవిభక్త ఆంధ్రప్రదేశ్ లో పాలన సాగించిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగాలలో ముస్లింలకు రిజర్వేషన్లు ఇవ్వడం ద్వారా 'కమ్యూనిటీ లేబొరేటరీ'ని ఏర్పాటు చేసిందని ఆయన విమర్శించారు. 2004 నుంచి 2014 వరకూ కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లిం రిజర్వేషన్ కోసం ఐదుసార్లు ప్రయత్నాలు చేసిందని, అయితా వారి ఎజెండా ముందుకు సాగకుండా సుప్రీంకోర్టు, ఈ దేశంలోని చట్టాలు నిలువరించాయని రాజ్‌నాథ్ సింగ్ వివరించారు.

## మంచి బట్టలేసినా ఓర్వలేని జగన్

**విజయనగరం,ఏప్రిల్24(నిఘా న్యూస్):** ఏపీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై జరిగిన రాయి దాడి ఘటనపై జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. జగన్ తలకు గాయం ఘటనను రాష్ట్ర సమస్యగా చిత్రీకరించాలని చూశారన్నారు. రాష్ట్ర ప్రజలు వాస్తవం గ్రహించడంతో వైసీపీ కుట్రలు ఫలించలేదన్నారు. గులక రాయితో ఎవరు కొట్టారో లేదా జగన్ కొట్టించుకున్నారో ప్రజలకే తెలుసన్నారు. విజయనగరం జిల్లా నెల్లిమర్లలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడతో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ నాలుగు దశాబ్దాల పాటు రాజకీయ పోరాటం చేసిన చంద్రబాబులో వాడి, వేడి ఇంకా తగ్గలేదన్నారు. రాష్ట్రంలో ఎవరు నవ్వినా, ఎవరి దగ్గర డబ్బులున్నా, మంచి బట్టలేసుకున్నా జగన్ చూడలేరన్నారు. గొప్ప నేత చంద్రబాబుని జైల్లో చూసి చలించిపోయానని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ప్రభుత్వం రాగానే తూర్పు కాపులను బిసి%-%ఎలో చేర్చేందుకు చొరవ తీసుకుంటామని పవన్ కళ్యాణ్ హావిరీ ఇచ్చారు. మే13వ తేదీన ఆంధ్రప్రదేశ్ ఓటర్లు పోలింగ్ బూత్‌లో తమ ఓటు ద్వారా ఫ్యాన్ స్విచ్ ఆపేయాలని పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు.

## నేటితో ముగియనున్న... నామినేషన్ల ఘట్టం

(మొదటిపేజీ తరువాయి)

ఒక్కరోజే ఉండటంతో పెద్ద సంఖ్యలో నామినేషన్‌లు దాఖలవుతున్నాయి. బుధవారం మెదక్ లోక్‌సభ స్థానానికి బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రాంరెడ్డి సెట్ 1 నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా వెంకట్రాంరెడ్డి వెంట సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్, బీఆర్ఎస్ నేత పుష్ప నాగేష్ యాదవ్ ఉన్నారు. జహీరాబాద్ లోక్‌సభ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ నామినేషన్ దాఖలు చేశారు. పార్టీ నాయకులు, అనుచరులతో కలిసి సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయానికి వెళ్లిన గాలి అనిల్ కుమార్.. ఎన్నిలక రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను సమర్పించారు.

## నేడు తెలంగాణకు అమిత్ షా

**న్యూఢిల్లీ ఏప్రిల్ 24(నిఘా న్యూస్):** పార్లమెంట్ ఎన్నికలపై కమలం పార్టీ సీరియస్ ఫోకస్ పెట్టింది. తెలంగాణలో బీజేపీ అగ్రనేతలు రసగా పర్యటించనున్నారు. ఈ క్రమంలో గురువారం కేంద్ర మంత్రి అమిత్ షా వస్తున్నారు. గురువారం మధ్యాహ్నం 12 గంటలకు సిద్దిపేటలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు. మెదక్ బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్‌రావుకు మద్దతుగా ఆయన ప్రచారం చేయనున్నారు. కాగా తెలంగాణలో ఐదు బహిరంగ సభలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా పాల్గొననున్నారు. గురువారం కేంద్ర మంత్రి అమిత్ షా తెలంగాణ పర్యటనకు వస్తున్నారని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి తెలిపారు. గురు, శుక్రవారాలు బన్సల్ తెలంగాణలో పర్యటిస్తారని పెద్ద సభలు, సమావేశాల కంటే డోర్ టు డోర్ ప్రచారానికే ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. మే నెల 13వ తేదీ వరకు నిర్మాణాత్మకంగా ప్రచారం సాగుతుందని చెప్పారు. ఈనెల 30, మే 3, 4 తేదీలలో మోదీ పర్యటించనున్నారు. ఈనెల 30న హైదరాబాద్‌లోని వివిధ రంగాల ప్రముఖులతో సమావేశం కానున్నారు. మే 4వ తేదీన నారాయణ పేట్, చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గాల్లో బహిరంగ సభల్లో పాల్గొననున్నారు.

## బిజెపికి ఓటమి భయం



(మొదటిపేజీ తరువాయి)

అబద్దాలు చెప్పడం, తప్పుదారిపట్టించడం, వారిని భయపెట్టడం వంటి స్థాయికి బీజేపీ నేతలు దిగజారారని విమర్శించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, బీజేపీ సీనియర్ నేతలపై ప్రియాంక గాంధీ మండిపడ్డారు. బీజేపీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం ప్రజల జీవితాలను మెరుగుపరచడం, ద్రవ్యోల్బణం, నిరుద్యోగం వంటి సమస్యలను పరిష్కరించడం, విద్య, ఆరోగ్య సౌకర్యాలు కల్పిండం వంటి అంశాలపై దృష్టి సారించి ఉంటే ఈరోజు వేదకలపై ఇతర అంశాలు ప్రస్తావించాల్సిన అవసరమే వచ్చేది కాదని ప్రియాంక అన్నారు. ఏప్రిల్ 19న జరిగిన తొలి విడత ఎన్నికలు తమకు అనుకూలం లేవని బీజేపీ నేతలు గ్రహించినందునే కాంగ్రెస్‌పై తప్పుడు ప్రచారం, దాడులు సాగిస్తున్నారని విమర్శించారు. ప్రధానితో సహా బీజేపీ అగ్రనేతల ప్రవర్తన చూసినప్పుడు ఎన్నికలు తమకు అనూకూలంగా లేవని వారు గ్రహించినట్టు కనిపిస్తోంది. వారంతో నిరాశానిస్పృహలతో కనిపిస్తున్నారు. అందుకే అసంబద్ధమైన ప్రకటనలు చేస్తున్నారు. 10 ఏళ్లలో ప్రజలకు ఉపయోగపడే పనులు చేసి ఉంటే ఈరోజు వేదకలపై అసంబద్ధమైన ప్రస్తావనలు వచ్చేవి కావు. ప్రతిరోజూ ఏదో ఒక కొత్త అంశాన్ని వారు ప్రస్తావిస్తున్నారు. అవేవీ ప్రజలకు ఉపయోగపడేవి కావు. ప్రజలకు అబద్దాలు చెప్పి, తప్పుదారి పట్టించి, భయపడ్డే స్థితికి దిగజారేవారు కాదు. ఎన్నికల ట్రెండ్స్ వారికి అనుకూలంగా లేనందునే ఇదంతా చేస్తున్నారు' అని ప్రియాంక అన్నారు. బీజేపీ చెబుతున్న విజన్ 2047ను ప్రియాంక నిలదీశారు. 'విరీరు విజన్ 2047 అంటున్నారు. ఏమిటా విజన్ ఆ విజన్ సాకారం దిశగా గత పదేళ్లలో విరీరు ఏం చేశారు సామాన్య ప్రజానీకానికి సంబంధించి విరీ విజన్ ఏమిటి నిరుద్యోగ సమస్య పరిష్కారానికి ఏమి చేస్తున్నారు ద్రవ్యోల్బణం మాటేమిటి' అని ప్రియాంక ప్రశ్నించారు. ప్రియాంక గాంధీ తన సోదురుడు రాహుల్ గాంధీ పోటీ చేస్తున్న వయనాడ్‌లో బుధవారంనాడు ఎన్నికల ప్రచారం సాగించారు. బుధవారం సాయంత్రంతో ఎన్నికల ప్రచారానికి తెరపడిరది. ఏప్రిల్ 26న కేరళలోని 20 లోక్‌సభ స్థానాలకు పోలింగ్ జరుగనుంది. దేశం కోసం గాంధీ కుటుంబం ప్రాణ త్యాగాలు చేసిందని ఎన్నికల ర్యాలీలో మాట్లాడుతూ ప్రియాంక అన్నారు. కుటుంబపాలన అంటూ బీజేపీ చేస్తున్న విమర్శలను ఆమె తిప్పికొట్టారు. 'గాంధీ కుటుంబం వారంతా నా కుటుంబ సభ్యులు. వారిని నేనెందుకు సమర్థించకూడదు. ప్రతి ఫ్యామిలీకి ఒక గౌరవం, సిద్ధాంతాలు ఉంటాయి. కుటుంబ సభ్యులంతా ఆ సిద్ధాంతాల కోసం పోరాడతారు. అది మా సాంప్రదాయం. రాముడు చేసింది కూడా ఇదే. నిజమేమిటో ప్రజల ముందుంది. గాంధీ కుటుంబం దేశం కోసం ప్రాణత్యాగాలు చేసింది. ఆ బాటలోనే మేము ముందుకు సాగుతున్నాం అని ప్రియాంక స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల సంపదం, నగలు, మంగళ సూత్రాలను కూడా దోచుకుంటుందని ప్రధాన మంత్రి మోదీ చేసిన వ్యాఖ్యలను ప్రియాంక గాంధీ తిప్పికొట్టారు. ఈ దేశం కోసం తన తల్లి మంగళసూత్రాన్ని త్యాగం చేసిందని గుర్తుచేశారు. ఓట్ల కోసం ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని అన్నారు.


# రేవంత్ సవాల్‌ను స్వీకరిస్తాను

**సంగారెడ్డి ఏప్రిల్ 24(నిఘా న్యూస్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సవాల్‌ను స్వీకరిస్తున్నానని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిది తొండి రాజకీయమని ఆయన ఇచ్చిన సవాలును తాను స్వీకరిస్తున్నానని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా బుధవారం హరీష్ రావు సంగారెడ్డిలో విరీడియాతో మాట్లాడుతూ ఆగస్టు 15వ తేదీ లోపు ఏకకాలంలో రైతు ఋణమాఫీ చేసి, ఆరు గ్యారెంటీలు అమలు చేస్తే తాను తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని మళ్ళీ ఎన్నికల్లో పోటీ చేయనని తనకు పదవులు ముఖ్యం కాదని అన్నారు. రైతు రుణమాఫీ, ఇచ్చిన హావిరీలు చేయకపోతే రేవంత్ రెడ్డి సీఎం పదవికి రాజీనామా చేస్తారా అని ప్రశ్నించారు. ఈ విషయాలపై తాను శుక్రవారం (ఎల్లుండి) అసెంబ్లీ ముందు ఉన్న అమరుల స్థూపం వద్దకు చర్చకు వస్తానని సీఎం రేవంత్ కూడా రావాలని హరీష్ రావు అన్నారు. కాగా రైతు రుణమాఫీపై బీఆర్ఎస్ నేతలు విసురుతున్న సవాళ్లకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూటిగా స్పందించారు. ఆగస్టు 15వ తేదీలోపు రుణమాఫీ చేసి హావిరీని నిలబెట్టుకుంటానని, విరీరు బీఆర్ఎస్ పార్టీని రద్దు చేస్తారా అని ప్రతి సవాల్ విసిరారు. రైతు రుణమాఫీ చేయకపోతే సీఎం పదవికి రాజీనామా చేయాలని బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు తనకు సవాల్ విసిరారని, అటు సూర్యుడు ఇటు పొడిచినా రుణమాఫీ చేస్తానని స్పష్టం చేశారు. లంబాడ గిరిజనుల ఆరాధ్య దైవాలైన

బావోజీ, సేవాలాల్‌ల సాక్షిగా ఆగస్టు 15లోగా అది జరుగుతుందని పునరుద్ఘాటించారు. తాను మాట ఇస్తే ఎలా ఉంటుందో హరీశ్‌రావు తన మామ కేసీఆర్‌ను అడిగి తెలుసుకోవాలన్నారు. ఇచ్చిన హావిరీని నిలబెట్టుకుంటూ తాను రుణమాఫీ చేస్తే బీఆర్ఎస్ పార్టీని రద్దు చేస్తారా అని హరీశ్‌కు సీఎం ప్రతి సవాల్ విసిరారు.

మంగళవారం నారాయణపేట జిల్లా కొడంగల్ నియోజకవర్గంలోని మద్దూరు మండలంలో నిర్వహించిన కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని దెబ్బతీసేందుకు బీజేపీ, బీఆర్ఎస్ కలిసి కుట్ర చేస్తున్నాయని ఆరోపించారు. తాము వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలకుగాను ఐదు గ్యారెంటీలు అమలు చేస్తున్నామని, కేసీఆర్ పదేళ్లలో ఇచ్చిన ఒక్క హావిరీని కూడా నెరవేర్చలేదన్నారు. డబుల్ బెడ్‌రూం ఇళ్లు, ఇంటికో ఉద్యోగం, కేజీ టు పీజీ విద్య, దళితులకు మూడెకరాల భూమి.. ఇలా ఏ హావిరీనీ కేసీఆర్ అమలు చేయలేదన్నారు. రెండుసార్లు చేసిన రుణ మాఫీ మిత్తికే సరిపోయిందని ఎద్దేవా చేశారు. పదేళ్లు ఏ హావిరీ అమలు చేయని కేసీఆర్‌కు ఈ ఎన్నికల్లో కోదండం వేయాల్సిన అవసరం ఉందన్నారు.

రైతుల రుణాల వసూళ్ల కోసం డీసీసీబీ తదితర బ్యాంకులు రైతులపై ఒత్తిడి తెస్తున్నట్లు తన దృష్టికి



వచ్చిందని, ఏ అధికారి ఒత్తిడి చేసినా ప్రభుత్వం సీరియ్‌సగా పరిగణిస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. ఆగస్టు 15వ తేదీలోపు రైతులు బ్యాంకుల నుంచి తీసుకున్న అసలు, మిత్తి నయా పైసలతో సహా చెల్లించే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. రైతుల నుంచి చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రూ.500 బోన్‌సగా ఇచ్చి మరీ ప్రతీ గింజను కొంటామని రేవంత్ రెడ్డి హావిరీ ఇచ్చారు.



నారాయణ జిల్లా నవ్వ మండలంలోని పి ఏ సి స్ మాజీ అధ్యక్షులు బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి బిజెపి పార్టీ మహబూబ్ నగర్ పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న డీకే అరుణ సమక్షంలో బిజెపి పార్టీలో చేరారు. డీకే అరుణ బిజెపి పార్టీ కండవా కప్పి ఘనంగా పార్టీలోకి స్వాగతించారు. ఈ సమావేశంలో బిజెపి పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

-నారాయణపేట, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):

## కాంగ్రెస్ నేతకు ఆర్థిక సాయం



**నాగార్జునసాగర్, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** నందికొండ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యోహాను కొద్దిరోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు, విషయం తెలుసుకున్న నందికొండ మున్సిపాలిటీ పట్టణ అధ్యక్షులు మోహన్ రావు యోహాన్ ఇంటికి వెళ్లి అతనికి ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐదవ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శంకర్, వెంకట్, టీ.వెంకటేశ్వర్లు, అప్పారావు పాల్గొన్నారు.

## దానం నామినేషన్‌కు కాంగ్రెస్ శ్రేణులు



**బాగ్ అంబర్ పేట్, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దానం నాగేందర్ బుధవారం నామినేషన్ దాఖలు చేసిన కార్యక్రమానికి బాగ్ అంబర్ పేట్ డివిజన్ నుండి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు. డివిజన్ కాంగ్రెస్ కమిటీ అధ్వర్యంలో వెయ్యి మంది కార్యకర్తలు పారి ర్యాలీగా బస్సులలో నామినేషన్ కార్యక్రమానికి వెళ్లారు. మాజీ పీసీసీ అధ్యక్షుడు వి.హనుమంతురావు జండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు పంజాల జ్ఞానేశ్వర్ గౌడ్, పుల్లా నారాయణస్వామి, పార్టీ నాయకులు లక్ష్మణ్ యాదవ్ లక్పతి యాదగిరి గౌడ్ గడ్డం లక్ష్మణ్ గౌడ్ శంభుల శ్రీకాంత్ గౌడ్ సత్తిబాబు గౌడ్ గడ్డం శ్రీధర్ గౌడ్ తోలుపునూరి కృష్ణా గౌడ్ అఫ్సర్, యూసఫ్, పంజాల వెంకటేశ్ గౌడ్ దొమకొండ కిషోర్ చెందలి సుధాకర్ ,కుంకుమ రాజేశ్వర రావు ఏనుగంటి దిలీప్ కుమార్ నేత జెల్లి శ్రీమంత్ గిరి తోలుపునూరి నరేశ్ గౌడ్ మహేష్ గౌడ్ శశిధర్ గౌడ్ సునిత రెడ్డి లావణ్య సందీప్ గౌడ్ భావి ధన్ రాజ్ ఎడెల్లి సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మహమ్మద్ గౌస్ కు వీహెచ్ నివాళులు



**బాగ్ అంబర్ పేట్, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మహమ్మద్ గౌస్ పార్థివ దేహానికి మాజీ ఎంపీ వి.హనుమంతరావు నివాళులర్పించారు. బుధవారం బాగ్ అంబర్ పేట్ భరత్ నగర్ లోని మహ్మద్ గౌస్ ఇంటికి విహెచ్ వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేసిన మహమ్మద్ గౌస్ సేవలను విహెచ్ గుర్తు చేసుకున్నారు. కుటుంబానికి అండగా ఉంటామని ఆయన హామీ ఇచ్చారు. విహెచ్ తో పాటు మాజీ కార్పొరేటర్ నారాయణస్వామి, కాంగ్రెస్ నాయకులు లక్ష్మణ్ యాదవ్, శంభుల శ్రీకాంత్ గౌడ్, లక్పతి యాదగిరి గౌడ్, రామ్మోహన్, కోటం అనిల్ కుమార్,రావుల సుధాకర్, చెంగలి సుధాకర్, తోట జగన్నాథం తదితరులు మమ్మద్ గౌస్ పార్థివ దేహానికి నివాళులర్పించారు.

## పోలవరం కూటమి అభ్యర్థిగా సిరి బాలరాజు




**జీలుగుమిల్లి, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పోలవరం నియోజకవర్గం లో రాబోయే ఎన్నికలలో వైసీపీని ఓడించే దిశ టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి పోటీ చేయడంతో పోలవరం జనసేన పార్టీ ఇన్చార్జి సిరి బాలరాజుకు కేటాయించారు. టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థిగా సిరి బాలరాజు గెలుపు దిశగా ప్రచారాలు ముమ్మరం చేశారు. జీలుగుమిల్లి ప్రారంభమయ్యి తాటాకులగూడెం, పాలచర్ల, కామయ్యపాలెం, రాజన్న గూడెం, వూచిక పాడు, అంకన్న గూడెం, దిబ్బగూడెం వరకు ఎన్నికల ప్రచార కార్యక్రమానికి జనసేన టిడిపి బిజెపి ఉమ్మడి అభ్యర్థి సిరి బాలరాజు ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకుంటూ రాబోయే ఎన్నికలలో మమ్మల్ని గెలిపిస్తే ప్రజల సమస్యలకు పోరాడుతామని ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఇంచార్జ్ బొరగం శ్రీనివాస్, ఏజెన్సీ టైగర్ కరాటం రాంబాబు, జనసేన పార్టీ సీనియర్ నాయకులు గడమనగు రవి కుమార్ టిడిపి నాయకులు కార్యకర్తలు జనసైనికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థిగా రౌతు నామినేషన్



**కొత్తపేట, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ నాయకులు రౌతు ఈశ్వరరావు తన అభిమానులు కార్యకర్తలతో అర్ డి వో కార్యాలయం వద్ద కొత్తపేట కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా నామినేషన్ దాఖలు చేశారు. ఎన్నికల అధికారికి జీవివి సత్యనారాయణ కు నామినేషన్ పత్రాలను అందజేశారు. మహాత్మా గాంధీ, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ దివంగత నేత రాజశేఖర్ రెడ్డి అంటే నాకు చాలా ఇష్టం ఆయన ఆశయాలు ఎప్పుడు ప్రజలకోసమే, పార్టీ సిద్ధాంతాలంటే ప్రాణంతో సమానం ఆయనకు వాటి కోసం ఎంత దూరమైనా వెళ్లేవారు.మన దేశంలో సెక్యులరిజం అనే పదానికి అర్థమే లేకుండా పోయింది. కాంగ్రెస్ సిద్ధాంతాలు నిలబడాలి, దేశానికి మన రాష్ట్రానికి మంచి జరగాలనే కాంగ్రెస్ లో చేరామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కు ప్రత్యేక హోదా రావాలి అంటే అది కాంగ్రెస్ తోనే సాధ్యం అవుతుంది కాంగ్రెస్ అధికారం లోకి రాగానే మొదటిగా మన రాష్ట్రానికి ప్రత్యేక హోదానే ఇస్తారు. కాంగ్రెస్ పార్టీ పెట్టిన అత్యద్భుత పథకాలు బడుగు బలహీన వర్గాలకు అందవలసిన పథకాలు పెట్రోలు గ్యాస్ కరెంట్ చార్జీలు తగ్గింపు ఆడవారికి ప్రతేక పథకాలు అమలు చేస్తారు. కొత్తపేట నియోజకవర్గంలో ప్రతి గ్రామన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దటం నా ధ్యేయం అని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కొత్తపేట నియోజకవర్గ పరిధిలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని ఈశ్వరరావు అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా కాంగ్రెస్ తోనే సాధ్యమని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కి ఒక్క అవకాశం కల్పించాలని ఈశ్వర రావు కోరారు. కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థిగా జంగా గౌతమ్ పోటి చేయనున్నారు.

# నూరు శాతం ఉత్తీర్ణత సాధించిన సెయింట్ ఫ్రాన్సిస్



## విద్యార్థులను అభినందించిన సిస్టర్ టీనా కొరియాకోస్

**పోలవరం, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** పోలవరం మండలంలో స్థానిక సెయింట్ ఫ్రాన్సిస్ ఇంగ్లీషు మీడియం హై స్కూల్ విద్యార్థులు ఈ సంవత్సరం జరిగిన పదవ తరగతి పరీక్షల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించారని ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ టీనా కొరియాకోస్ తెలిపారు.సెయింట్ ఫ్రాన్సిస్ హై స్కూల్లో పదవ తరగతిలో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు అభినందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలకు హాజరైన ముప్పై ఎనిమిది మందిలో అందరు ఉత్తీర్ణత సాధించారని, వారిలో ముప్పై ఆరు మంది విద్యార్థులు ప్రథమ శ్రేణిలో పాస్ కావటం తమ స్కూల్ కు గర్వకారణం అని అన్నారు.విద్యార్థులకు క్రమశిక్షణతోపాటు, రోజువారి పాఠాలను ఒక ప్రణాళిక క్రమ పద్ధతిలో తమ టీచర్లు బోధించడంతోనే తమకు మంచి ఫలితాలు వచ్చాయని ఆమె అన్నారు. తమ స్కూల్లో చదివిన విద్యార్థులు ఎందరో అత్యున్నత స్థానాల్లో ఉన్నందున ఎంతో గర్వంగా ఉందన్నారు.ఈ ఫలితాలే కాకుండా ఒలంపియాడ్ లో ప్రతిష్టాత్మకంగా జరిగిన పోటీల్లో వై.కేజియ గణితంలో గోల్డ్ మెడల్ తో స్టేట్ 254 వ ర్యాంకు,సైన్స్ లో గోల్డ్ మెడల్ తో 278 వ ర్యాంకు,ఎస్ కే. మహబూబ్ కౌశర్ హిందీ లో గోల్డ్ మెడల్ స్టేట్ లో 54 వ ర్యాంకు,సైన్స్ లో కాంస్య పతకం 439 వ ర్యాంకు,బి యు వి ప్రణిత్ సైన్స్ లో వెండి పథకం స్టేట్ లో 415 వ ర్యాంకు సాధించారని వారందరికీ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గెలుపు కోసం రఘువీర్ రెడ్డి పూజలు



**నాగార్జునసాగర్, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీలో బుధవారం సత్యనారాయణ స్వామి దేవాలయంలో కుటుంబ సభ్యులతో పూజలు నిర్వహించిన నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి, నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ తరఫున నల్గొండ జిల్లా పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కుందూరు రఘువీర్ రెడ్డి నామినేషన్ ప్రక్రియలో భాగంగా జానారెడ్డి నివాసం నుండి తల్లిదండ్రుల ఆశీస్సులు తీసుకొని సత్యనారాయణ స్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. కుందూరు జానారెడ్డి కుటుంబానికి కలిసి వచ్చిన సత్యనారాయణ స్వామి ఆలయం. ఎన్నికల సమయంలో నామినేషన్ వేసే రోజు ఆలయానికి వచ్చి పూజలు చేయడం కుందూరు జానారెడ్డి కుటుంబానికి ఆనవాయితిగా ఉండిపోయింది. ఇప్పుడు జరిగే పార్లమెంట్ ఎన్నికలలో భారీ మెజారిటీ కోసం ప్రయత్నం చేస్తున్నామని అదేవిధంగా నల్గొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ మెజారిటీతో కుందూరు రఘువీర్ రెడ్డిని గెలిపించుకుంటామని కాంగ్రెస్ నాయకులు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కర్నాటి లింగారెడ్డి తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి, వైన్స్ ప్రసాద్ మున్సిపల్ చైర్మన్ అన్నపూర్ణ, కౌన్సిలర్లు తిరుమల కొండ మోహన్ రావు ఈర్ల రామకృష్ణ కాంగ్రెస్ పార్టీ నాయకులు రామకృష్ణారెడ్డి ఉంగరాల శ్రీను చిన్ని జంగయ్య శంకర్ ఆదాసు విక్రమ్ రాంబాబు సాగర్ బాబు మోహన్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కరాటేలో గోపాల్ రెడ్డి ప్రపంచ రికార్డు




**కాచిగూడ, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** 20 సెకండ్లలో 24 నాపరాళ్లను కిక్స్ తో పగలగొట్టి డాక్టర్ జీఎస్ గోపాల్ రెడ్డి 24 వరల్డ్ రికార్డ్ ను సొంతం చేసుకున్నారు. జీవిఆర్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో అకాడమీ డైరెక్టర్, మాస్టర్ డా.జీ.ఎస్.గోపాల్ రెడ్డి బుధ వారం అకాడమీ ప్రాంగణంలో నిర్వహించిన వివిధ వరల్డ్ రికార్డ్స్ ప్రతినిధుల సమక్షంలో జరిగిన ప్రదర్శనలో తన 24 సెకండ్ల లక్ష్యాన్ని 20 సెకన్ల లో పూర్తి చేసి 24 రికార్డుల్లో ప్రతిభ కనబరిచి రికార్డు సృష్టించారు. అ నంతరం గోపాల్ రెడ్డి మాట్లాడు తూ 20సెకన్లలో 24 బండరాళ్లను పగులగొట్టి 24 ప్రపంచ రికార్డుల్లోకి స్థానం సాధించడం ఎంతో గర్వంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా రికార్డ్స్ ప్రతినిధులు బింగి నరేందర్ గౌడ్,ఇండియా చీఫ్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రతి నిధి సుభాషిని, తెలంగాణ రాష్ట్ర జీనియస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రతినిధి డాక్టర్ పెద్ది ఈశ్వర్, గోల్డెన్ స్టార్ ప్రపంచ రికార్డ్ ప్రతినిధి లయన్ విజయలక్ష్మి, భారత్ ప్రపంచ రికా ర్డ్స్ ప్రతినిధి దేవేందర్ బండారి, విశ్వం ప్రపంచ రికార్డ్ ప్రతినిధి సింగజోగి జై కృష్ణ యాదవ్, 21 సెంచరీ ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రతినిధులు మాట్లాడుతూ గోపాల్ రెడ్డి ఎంత ప్రతిభ గల క్రీడాకారుడు అన్నారు. వరల్డ్ రికార్డు లోనే ఈ ప్రదర్శన మొట్టమొ దటిసారిగా చేయడం జరిగిందని అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అతిథులుగా అశోక్ ఆనంద్ కుమార్ సీనియర్ అడ్వకేట్, జగదీష్ చంద్ర డైరెక్టర్ అపరాజిత గ్రూప్ డాక్టర్ కృష్ణారెడ్డి, డాక్టర్ అచ్యుతా దేవి ప్రిన్సిపల్ రెడ్డి కాలేజ్, డాక్టర్ ఉమామహేశ్వరరావు ప్రొఫెసర్ ఉస్మానియా యూనివర్సిటీ తరువాత, నేతాజీ స్కూల్ డైరెక్టర్ నిరంజన్ రెడ్డి, సమీర్, మాణిక్ ప్రభు తదితరులు పాల్గొన్నారు.

## పోలవరం వైసీపీ అభ్యర్థి నామినేషన్



**జీలుగుమిల్లి, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** ఏలూరు జిల్లా పోలవరం అసెంబ్లీ వైసీపీ అభ్యర్థిగా తెల్లం రాజలక్ష్మి బుధవారం నామినేషన్ వేశారు. కోటరామచంద్రపురం ఐటీడీఏ కార్యాలయ ఎన్నికల రిటర్నింగ్ ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి ఎం.సూర్య తేజకు నామినేషన్ పత్రాన్ని పోలవరం అభ్యర్థి తెల్లం రాజలక్ష్మి అందించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్ కుమార్, పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు వైసిపి నాయకులు నియోజవర్గ స్థాయి కార్యకర్తలు వేలాదిమంది పాల్గొన్నారు.

## వైభవంగా సీతా రాముల రథోత్సవం



**తూప్రాన్, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా మున్సిపల్ కేంద్రమైన తూప్రాన్ లోని రాములు గుడి వద్ద సీతా రామచంద్రస్వామి రథోత్సవం కార్యక్రమం శోభాయమానంగా మనసులను హత్తుకునే విధంగా నిర్వహించారు. వేద పురోహితుల సమక్షంలో హోమము, రథం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రథోత్సవ కార్యక్రమం కన్నుల పండుగగా జరిగింది. ఈ కార్యక్రమానికి తూప్రాన్ ప్రజా ప్రతినిధులతో పాటు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు, పుర ప్రముఖులు, శ్రీ సీత రామచంద్రస్వామిని దర్శించుకున్నారు. భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## బిజెపి గెలవాలని మెట్ల మార్గంలో కాలినడక



**కూకట్‌పల్లి, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డితోపాటు వారణాసిలో ప్రధాని నరేంద్రమోడీ అత్యధిక మెజారిటీతో విజయం సాధించాలని కోరుతూ మేడ్చల్ అర్బన్ జిల్లా బీజేపీ ఒబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి దుర్గాప్రసాద్ ఆద్వర్యంలో దీపక్, శివకుమార్, సిహెచ్ రాజు ప్రభృతులు కలియుగ ప్రత్యక్ష దైవమైన తిరుమల శ్రీవెంకటేశ్వరస్వామి వారిని మెట్ల మార్గం ద్వారా నడుచుకుంటూ వెళ్లి దర్శించుకున్నారు. ప్రజా సేవకులైన కొండ విశ్వేశ్వర్ రెడ్డి భారీ మెజార్టీతో ఎంపీగా విజయాన్ని అందుకోవడంతో పాటు నరేంద్రమోడీ మూడోసారి ప్రధానమంత్రి పీఠాన్ని అధిష్టించాలని ఏడుకొండల స్వామిని కోరుకున్నట్లు ఈ సందర్భంగా దుర్గాప్రసాద్ తెలిపారు. మోడీతోనే దేశంలో ప్రగతి, సుస్థిరమైన పాలన సాధ్యమవుతుందని పేర్కొన్నారు. తన మనోవాంఛ నెరవేరి మరోమారు కేంద్రంలో బీజేపీ సర్కారు కొలువు దీరాలని వారు ఆకాంక్షించారు.

## కాంగ్రెస్ ను గెలిపించాలని ఇంటింటి ప్రచారం



**అడ్డగూడూరు, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** అడ్డగూడూరు మండల కేంద్రంలో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ ప్రచార కరపత్రాలను చూపిస్తూ,కాంగ్రెస్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను. అభివృద్ధి పనులు వివరిస్తూ భువనగిరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కుమార్ రెడ్డి చేతి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పోలెబోయిన లింగయ్య యాదవ్, పట్టణ అధ్యక్షులు పూలపల్లి సోమిరెడ్డి, బాలెంల విద్యాసాగర్,మంద రామచంద్రు, గూడెపు మల్లయ్య,బాలెంల సురేష్, నాగులపల్లి రమేష్, పాక సింహాద్రి,మేకల పవన్, ఉడుగు మల్లేష్, పరిగల మధు,బాలెంల మహేందర్, గుత్త వినోద, తుప్పతి లక్ష్మి, రాణమ్మ, ముత్తమ్మ, ధనమ్మ ,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మంగపేట ప్రభుత్వ కళాశాలలో ఉత్తమ ఫలితాలు

### ప్రిన్సిపాల్ గూళ్ల వెంకటయ్య



**మలుగు, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో ప్రకటించిన ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలలో ఎక్కటి సరోజనీ, శేషారెడ్డి విద్యార్థులు అద్భుతమైన ఫలితాలు సాధించి తమ ప్రతిభను మరోసారి నిరూపించుకున్నారు. ద్వితీయ సంవత్సరంలో 112 మంది విద్యార్థులు హాజరుకాగా 110 మంది విద్యార్థులు ఉతీర్ణులై 98.2 శాతము ఉతీర్ణత సాధించారు. విద్యార్థుల నిరంతర అధ్యయనం, కృషి, పట్టుదల, అధ్యాపకులనాణ్యమైనబోధన,ప్రిన్సిపాల్నిరంతర పర్యవేక్షణ, సూచనలుసలహాలతోఈసంవత్సరంఉన్నతమైనఫలితాలు సాధ్యమైనవి. తమ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి కళాశాల అధ్యాపకులపేరునునిలబెట్టారనిప్రిన్సిపాల్ గూళ్ల వెంకటయ్య అన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వెంకటయ్య, అధ్యాపకులు రేణుకాదేవి జ్యోతిర్మయి, సంతోష్ కుమార్,లక్ష్మణ అనిల్ కుమార్ రవీంద్రనాయక్, శ్రీనివాస్ చిరంజీవి, రాజు, వైష్ణవి, వందన బోధనేతర సిబ్బంది దేవదాసు, లక్ష్మీ, శ్రీకాంత్ లు హర్షం వ్యక్తం చేశారు.



అనారోగ్యంతో మృతి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మహమ్మద్ గౌస్ పార్థివ దేహం వద్ద నివాళులర్పించిన అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్.

*-బాగ్ అంబర్ పేట్, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):*

## రాష్ట్రస్థాయిలో మూడో ర్యాంకు సాధించిన శశాంక్



**మధిర, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు బుధవారం విడుదల చేసిన ఇంటర్ ప్రథమ సంవత్సర పరీక్షా ఫలితాల్లో పాగి శశాంక్ 466 మార్కులతో రాష్ట్రస్థాయిలో మూడో ర్యాంకు సాధించారు.మధిరకు చెందిన శశాంక్ ఇంటర్మీడియట్లో ఎంపీసీ చదువుతున్నారు. ఇంటర్ ప్రథమ సంవత్సర ఫలితాల్లో ఎంపీసీ విభాగంలో 470 మార్కులకి 466 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో మూడవ ర్యాంకు సాధించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో రాష్ట్ర స్థాయిలో మూడో ర్యాంక్ సాధించిన పాగి శశాంక్ ని పట్టణ ప్రముఖులు అభినందించారు.

## కేజీ గంజాయి స్వాధీనం చేసుకున్న పోలీసులు



**మధిర, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** మధిర పట్టణంలో గంజాయిని విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను మధిర టౌన్ ఎస్ఐ సంధ్య ఆధ్వర్యంలో అరెస్టు చేసి వారి వద్ద నుండి ఒక కేజీ 380 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు మధిర సీఐ మధు విలేకరులకు తెలిపారు. పోలీసులు నందిగామ క్రాస్ రోడ్డు వద్ద వాహనాలను చెక్ చేస్తుండగా ఏపీ 39 ఎఫ్ఏ 64 నంబర్ గల పల్సర్ ద్విచక్ర వాహనంపై వస్తున్న మైలవరంకు చెందిన షేక్ జాఫర్ తమ్మిశెట్టి నరసింహారావులు పోలీసులు చూసి పారిపోతుండగా వారిని పట్టుకొని విచారించడంతో వారి వద్ద గంజాయి దొరికినట్లు తెలిపారు. వీరికి ఒరిస్సా రాష్ట్రానికి చెందిన మధు ద్వారా మైలవరంకి చెందిన శివ వద్దకు గంజాయి సరఫరా అవుతుందని సీఐ తెలిపారు. శివ వద్ద నుండి కొనుగోలు చేసిన జాఫర్, నరసింహారావు వివిధ ప్రాంతాల్లో గంజాయి అమ్ముతున్నట్లు విచారణ తేలిందన్నారు. గంజాయి అమ్ముతున్న వ్యక్తులను అరెస్టు చేయడంలో చాకచక్యంగా వ్యవహరించిన మధిర పట్టణ ఎస్ఐ సంధ్య హెడ్ కానిస్టేబుల్ ప్రకాష్ రావు హోంగార్డు విజయబాబు,మురలీకృష్ణను సిఐ మధు అభినందించారు.

## మూలమంత్ర హోమం నిర్వహించిన కార్పొరేటర్



**రామంతపూర్, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** రామంతపూర్ మెయిన్ రోడ్డుపై గల శ్రీ శ్రీ కట్టమైసమ్మ దేవాలయంలో అమ్మవారి వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. వార్షికోత్సవ సందర్భంగా స్థానిక కార్పొరేటర్బండారుశ్రీవాణి వెంకటరావు అమ్మవారి అభిషేకం, మూలమంత్ర హోమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ బండారు శ్రీవాణి మాట్లాడుతూ డివిజన్లో ప్రతి ఒక్కరు ఆయు ఆరోగ్యంగా సుఖ శాంతులతోనే ఉండాలని కోరుకున్నట్టు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు రమేష్, ప్రధాన కార్యదర్శి వాకా నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## రామంతపూర్ లో ఖాళీ అవుతున్న బిఆర్ఎస్

### బిజెపిలో చేరుతున్న బిఆర్ఎస్ నేతలు



**రామంతపూర్, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** రామంతపూర్ డివిజన్ బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు జిల్లా మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ శాగ రవీందర్ బుధవారం బిఆర్ఎస్ పార్టీ నుండి 100 మంది కార్యకర్తలతో కలిసి రామంతపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు బండారు వెంకట్రావు ఆధ్వర్యంలో బీజేపీ పార్టీలో చేరారు. రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు, ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ పార్టీ కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బిజెపి ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్ దేవసాని బాలచందర్ పార్టీ సీనియర్ నాయకులు బుర్ర రాజేశ్వర్ ముత్తినేని జగదీష్, శ్రీనివాస శర్మ, రేవు నరసింహ కురుమ,వల్లపు జగన్ యాదవ్, తాళ్ల బాలకృష్ణ గౌడ్, పరివేద వెంకటేశ్వరరావు,సంకూరి కుమారస్వామి, వెంపటి శ్రీనివాస్, సురేష్, ఉపేందర్ యాదవ్,పడిగం నాగేష్, బీరప్ప కురుమ బొడ్డుపల్లి ఆనంద్,బొడ్డుపల్లిలింగం స్వర్ణ షిండే, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ జస్టిస్ కార్యవర్గ సభ్యునిగా అర్జున్ రావు


### జాతీయ ఉపాధ్యక్షుడు డా.సుఖ డేనియల్



**షాద్ నగర్, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్ తెలంగాణ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా అమ్మ మ్యాట్రిమోనీ అధ్యక్షుడు బి.ఏం. అర్జున్ రావు నియమితులయ్యారు. ఈ మేరకు జాతీయ అధ్యక్షుడు మెహతాబ్రాయి నుండి ఉత్త ర్వులు వెలుబడగా జాతీయ ఉపాధ్యక్షుడు డాక్టర్ సుక్కా డేనియల్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్ సగ్గు వేణుమాధవ్ అర్జున్ రావుకు ఐడి కార్డును అందజేశారు. రాష్ట్రఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు దుశాలువతో సత్కరించి సంస్థలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బి.యం. అర్జున్ రావు మాట్లాడుతూ ఈ ఆర్గనైజేషన్లో చేరటం నాకు చాలా సంతోషంగా ఉందని, నేను తప్పకుండా అందరికీ అందుబాటులో ఉండి, నా వంతు సహకారం అందిస్తానని, పుస్తక నియమాలను పాటిస్తూ సంస్థ పురోగతికి తోడ్పడతానని, జాతీయ మానవ హక్కులు సామాజిక న్యాయం అనే నినాదంతో కూడిన మన సంస్థలో ఇంకా ఎక్కువ మందిని భాగస్వాములను చేసి ముందుకు తీసుకెళ్తానని అన్నారు. నాపై నమ్మకంతో నియమించిన జాతీయ అధ్యక్షులు డాక్టర్ మెహతాబ్రాయి కి, నన్ను ఆదరించి, నియమించి నాకు ఈ బాధ్యతలు అప్పగించిన జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ సుక్కా డేనియల్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సగ్గు వేణుమాధవ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ కొమ్ము వెంకన్న బాబుకు నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, యాదవ రెడ్డి, బి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కూటమి అభ్యర్ధి బండారు నామినేషన్





**కొత్తపేట, ఏప్రియల్ 24 (నిఘా న్యూస్):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గంలో పసుపు దండును దృశ్య రూపంలో చూసాం. ప్రతి పక్షం పార్టీలో అసలు ఏమి లేదు అనేస్థాయి నుండి బండారు సోదరులు చేసిన కృషి వల్ల మార్పు కోరుకుంటున్న ప్రజానీకం గుండెల్లో నుండి ఏదైనా చేయగలం అనే దాకా ముందుకు సాగారు ఎన్డీఏ తమ్ముళ్లు. ఒక పక్క పార్టీపై అభిమానం, మరో ప్రక్క బండారు సోదరులు చేసే సేవా కార్యక్రమాలు వెరసి మొత్తంగా బుధవారం నామినేషన్ కోసం నియోజకవర్గ రహదారులు పసుపు, తెలుపు, కాషాయ మయంగా మారాయి. బండారు ఇంటి వద్ద నుండి ర్యాలీగా బయలు దేరి కొత్తపేట ఆర్డీఓ కార్యాలయానికి చేరుకొని ఎన్డీఏ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా బండారు సత్యానందరావు కొత్తపేట రిటర్నింగ్ అధికారి జీవివి సత్యనారాయణకు తన నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. మరో నామినేషన్ సెట్ ను సత్యానందరావు సతీమణి కమలారాణి రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అందజేశారు. జిల్లా టీడీపీ అధ్యక్షురాలు రెడ్డి అనంత కుమారి, జనసేన ఇన్చార్జి బండారు శ్రీనివాస్, టీడీపీ నేతలు ఆకుల రామకృష్ణ, బూసి జయలక్ష్మి, ముదునూరి వెంకటరాజు, ముత్యాల బాబ్జి, పాలూరి సత్యానందం సమక్షంలో దాఖలు చేశారు. కొత్తపేట నియోజకవర్గంలో గల ఆలమూరు, ఆత్రేయపురం, రావులపాలెం, కొత్తపేట మండలాల నుండి వేలాదిగా జనసేన, టిడిపి, బిజెపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జన సునామీ మధ్య వంశీ నామినేషన్

### దక్షిణంలో హోరెత్తిన జనసేన నినాదం



**విశాఖపట్నం, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** విశాఖ దక్షిణ నియోజకవర్గం కూటమి అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్ నామినేషన్ జన సునామీ మధ్య అట్టహాసంగా సాగింది. కనీవినీఎరుగని రీతిలో జనం తండోపతండాలుగా తరలివచ్చారు. పూర్ణా మార్కెట్ దుర్గాలమ్మ అమ్మవారి దేవాలయం వద్ద ప్రారంభమైన ర్యాలీ పోలీస్ బ్యారెక్స్, పోలీస్ బారెక్స్, చిత్రాలయ థియేటర్ రోడ్, జగదాంబ మీదుగా టర్నర్ చౌల్ట్రీకి చేరుకుంది. ఉదయం నుంచే పూర్ణ మార్కెట్ వద్ద అభిమానులు కార్యకర్తలు నాయకులు, పెద్ద ఎత్తున తరల రావడంతో ఆ ప్రాంతమంతా సందడిగా మారిపోయింది. ర్యాలీ జగదాంబ కూడలి వద్దకు రాగానే కనుచూపు మేరంతా ఇసుకేస్తే రాలనంతగా జనం కనిపించారు. మహిళలు, వృద్ధులు ఎండను సైతం లెక్కచేయకుండా ర్యాలీ చివర వరకు కొనసాగారు.ర్యాలీ సముద్రం లా ఉప్పొంగిన జన జాతరను తలపించింది. వాడ వాడలా నుంచి వంశీకృష్ణ శ్రీనివాస్ నామినేషన్ కు తరలివచ్చారు.ఈ నామినేషన్ నేపథ్యంలో వంశీ అత్యధిక మెజార్టీ తో గెలుపు తథ్యం అని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. దక్షిణ నియోజకవర్గ జనసేన టీడీపీ బిజెపి శ్రేణులు భారీ ర్యాలీ గా తరలి రావడంతో దక్షిణ వీధులు కిక్కిరిసి పోయాయి. ఈ కార్యక్రమంలో విశాఖ ఎంపీ అభ్యర్థి భరత్ తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ, పెద్దలు బాబ్జీ, సుధాకర్, శివ ప్రసాదరెడ్డి కార్పొరేటర్లు సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జల్పల్లిలో ఖాళీ అవుతున్న బిఆర్ఎస్



**పహాడీషరీఫ్, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** జల్పల్లి మున్సిపాలిటీ పరిధిలో బీఆర్ఎస్ పార్టీ ఖాళీ అవుతుంది. కాంగ్రెస్ లోకి బీఆర్ఎస్ నాయకుల వలసలు రోజు రోజుకు పెరుగుతున్నాయి. ఇటీవలనే జల్పల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఆరుగురు బీఆర్ఎస్ కౌన్సిలర్లు ఒక వైస్ చైర్మన్ మున్సిపాలిటీ బీఆర్ఎస్ అధ్యక్షుడు తో సహా పలువురు నాయకులు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. కాగా బుధవారం జల్పల్లి మున్సిపాలిటీ స్పోక్స్ పర్సన్ సయ్యద్ అబ్దుల్ రవూఫ్, జనరల్ సెక్రటరీ మీర్జా షాకీర్ బేగ్, నాయకులు ఫైసల్ ఖాన్, మొహమ్మద్ సాజిద్, ముజామి, సయ్యద్ అలీ పాష తదితరులు 30 మంది బీఆర్ఎస్ కార్యకర్తలు మున్సిపాలిటీ ఎన్నికల ఇంచార్జ్ చల్వాది రాజేష్, కొండల్ యాదవ్ ఆధ్వర్యంలో లక్ష్మారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి లక్ష్మారెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిద్దాం అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను సీఎం రేవంత్ రెడ్డి నెరవేర్చారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందని మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి అన్నారు. ప్రజల ఆకాంక్షలు కాంగ్రెస్ ప్రభుత్వం తోనే నెరవేరుతాయని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

# గాజువాక అభ్యర్థి గుడివాడ గెలుపు ఖాయం



**విశాఖపట్నం, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** జీవీఎంసీ 76వ వార్డు నడిపూరు గ్రామం నుండి పెదగంట్యాడ జంక్షన్ కొత్త గాజువాక మీదుగా తాసిల్దార్ కార్యాలయం వరకు దొడ్డి రవణ ఆధ్వర్యంలో 76 వార్డ్ నుండి అధిక సంఖ్యలో అభిమానులు కార్యకర్తలు నామినేషన్ ర్యాలీలో పాల్గొన్నారు. దొడ్డి రమణ మాట్లాడితూ కాబోయే ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, గాజువాక నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి గుడివాడ అమర్నాథ్ గెలుపు ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో ప్రభుత్వం మనదేనని జగన్మోహన్ రెడ్డి సహాయ సహకారాలతో గాజువాకలో మరింత అభివృద్ధి పథంలో గుడివాడ అమర్నాథ్ తీసుకువెళ్తారని అన్నారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో 76వ వార్డు నుండి వేలాదిమంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి శంకర్ నారాయణ రంబ నారాయణమూర్తి, చిక్క సత్యనారాయణ, కులుకూరి మంగరాజు, తాటికొండ జగదీష్, తాటికొండ అచ్యుత్, కాకినాడ పెంటరావు, పరం కోసం ప్రమీల, నరసింహమూర్తి, అండిబోయిన సన్ని, కల్లూరి సత్యప్రసాద్, నాలీ శ్రీనివాసరావు, దేనిశెట్టి చిన్న, శరత్, శ్రీకాంత్, గొంప రమేష్, రామ జ్యోతి, పరమేశ్వరి, కే.జయలక్ష్మి కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బాలకృష్ణ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే



**పహాడీషరీఫ్, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** గత రెండు రోజుల క్రితం మృత్యువుతో పోరాడి అమరుడైన స్వర్గీయ ఉస్కెమూరి బాలకృష్ణ నివాసమునకు వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి ధైర్యం చెప్పిన మాజీ మంత్రి మహేశ్వరం శాసన సభ్యురాలు పి.సబితా ఇంద్రారెడ్డి. స్వర్గీయ బాలకృష్ణ తండ్రిగారైన నిరంజన్ రోధన వర్ణాతీతం, సంవత్సర క్రితం భార్యని కోల్పోయి పుట్టెడ దుఃఖంతో ఉన్న నిరంజన్ కు ఉన్న ఒక్క కొడుకు మృత్యువాత పడటం, బోరున కన్నీరు కారుస్తున్న ఆయనను ఓదార్చి గుండెను రాయి చేసుకుని గట్టిగా, ధైర్యంగా ఉండాలని మరింత బాధ్యత పెరిగినదని కోరుతూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## భారీగా పట్టుబడిన మద్యం



**విశాఖపట్నం, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** తిమ్మాపురం శివారు కోనవానిపాలెం గ్రామ పరిధిలోని పాన్ షాపులో భారీ మద్యం పట్టుకున్నట్లు జిల్లా ఫ్లయింగ్ స్క్వాడ్ సి ఐ సూర్యకుమారి తెలిపారు. మంగళవారం తమకు వచ్చిన సమాచారం మేరకు కోనవానిపాలెం జాతీయ రహదారి ప్రక్కనున్న వాయుపుత్ర పాన్ షాపు పై జిల్లా ఫ్లయింగ్ స్క్వాడ్ టీం దాడి నిర్వహించామన్నారు. ఈ దాడిలో 98 బాటిళ్ళ మద్యంను స్వాధీనం చేసుకున్నామన్నారు. వీటి విలువ 17010 రూపాయలు ఉంటుందని ఆమె తెలిపారు. పంచనామా నిర్వహించిన అనంతరం కేసు నమోదు చేసి యస్ రాయవరం పోలీసులకు అప్పగించినట్లు సిఐ సూర్యకుమారి తెలిపారు. ఈ దాడిలో జిల్లా ఫ్లయింగ్ స్క్వాడ్ టీం జి యస్ టి ఆఫీసర్ ప్రసాదరావు, యస్ ఐ నాగకార్తీక్, హెడ్ కానిస్టేబుల్ మహేష్, రమణ పాల్గొన్నారు.

## కెసిఆర్ బస్సు యాత్రకు ఘన స్వాగతం




**ఉప్పల్, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** తొలి తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ బస్సుయాత్రలో భాగంగా మిర్యాలగూడకు బయలుదేరిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు ఉప్పల్ రింగు రోడ్డులో బి ఆర్ ఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి నేర్ధం భాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో నాయకులు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి నేర్ధం భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ తిరిగి పూర్వ వైభవం రానుందని 10 నుండి 12 పార్లమెంటు స్థానాలను గెలుచుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. 14 రోజులపాటు కొనసాగే బస్సు యాత్ర విజయవంతంగా కొనసాగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. బస్సు యాత్ర చేపట్టిన కేసీఆర్ కు దారి పొడుగునా గులాబీ శ్రేణులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మాజీ డివిజన్ అధ్యక్షులు గజ్జెల సత్యరాజ్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు రవి నాయక్,వినోద్ శంకర్, రాజు సుశాంత్, విగ్నేష్ ,రమేష్, మారయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రాగిడి నామినేషన్ కు నాచారం నేతలు



**నాచారం, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** నాచారం డివిజన్లో ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగుతుంది గతంలో ఉప్పన శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి గెలుపుకై కృషి చేశాం అదే మాదిరిగా మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపుకి ప్రతి ఒక్కరు కృషి చేస్తామని డివిజన్ బిఆర్ఎస్ నాయకులు తెలిపారు. మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా రాగిడి లక్ష్మారెడ్డి నామినేషన్ కార్యక్రమానికి నాచారం డివిజన్ నుంచి నాయకులు కార్యకర్తలు సుమారు వందమంది ర్యాలీగా మేడ్చల్ కలెక్టర్ కార్యాలయానికి బయలుదేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి మేకల ముత్యం రెడ్డి, మేడల మల్లికార్జున గౌడ్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉద్యమ కారులు మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వలిగొండలో ఇంటర్ విద్యార్థుల ప్రతిభ



**వలిగొండ, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పట్టణ కేంద్రంలో బుధవారం వెల్లడించిన ఇంటర్ ఫలితాలలో మండల ర్యాంకులు సాధించిన వలిగొండ మండల కేంద్రంలోని ప్రగతి జూనియర్ కళాశాల విద్యార్థులు ఎంపీసీ సెకండ్ ఇయర్ లో ప్రణీత 906 భవ్య 883 బైపిసి సెకండియర్ లో దుర్గాప్రసాద్ 878 సురేఖ 829 సీఈసీ సెకండియర్ లో శివరంజని 737 ప్రథమ సంవత్సరం బైపీసీలో గోరి నజ్రిన్ 395 శృతి 394 నజ్మా 326 ఇస్రాత్ బేబీ 304 మార్కులు సాధించారు వీరిని కళాశాల ప్రిన్సిపల్ అధ్యాపక బృందం అభినందించారు.



గంభీరావుపేట మండలం నర్మాల ఎంపీ యుపిఎస్ పాఠశాల విద్యార్థులు గొర్రె వేదశ్రీ, మిద్దె రోషిని లు తెలంగాణ గురుకుల పాఠశాల అడ్మిషన్ పరీక్షల్లో సీట్లు సాధించారు. వీరికి ప్రధానో పాధ్యాయులు ఏ.మోహన్ ఉపాధ్యాయులు సుభాష్ చంద్ర, సువర్ణ, దేవరాజు గ్రామస్తులు తల్లిదండ్రులు అభినందనలు తెలియజేశారు.

*-గంభీరావుపేట, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):*

## వధూవరులను ఆశీర్వదించిన బిజెపి నేతలు



**వలిగొండ, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అరూర్ గ్రామానికి చెందిన సాకి మల్లేశ్ వివాహ మహోత్సవానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సి.ఎన్.రెడి అరూర్ గ్రామ వాస్తవ్యులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కొత్త రామచందర్ యాదవ్, ఆవులు బిక్షపతి సింగన బోయిన కృష్ణ, కొత్త వెంకటేశం, ఎలగందుల రవీందర్, జెట్టి నరేష్, కేదార్ నరేష్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జ్యోతుల సమక్షంలో తెలుగుదేశంలో చేరికలు



**గోకవరం, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** గోకవరం మండలం గంగంపాలెం గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన మరిచర్ల నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ వెన్నముద్దల రాజుల దొర, వార్డ్ మెంబర్ యర్ర దొంగబాబు, వార్డ్ మెంబర్ సింహాద్రి శ్రీను, మాజీ ఉపసర్పంచ్ సింహాద్రి నాగేశ్వరరావు, సుమారు50 కుటుంబాలు జగ్గంపేట నియోజకవర్గం ఉమ్మడి పార్టీల నుంచి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న జ్యోతుల నెహ్రూ సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరందరికీ పార్టీ కండువాలతో టిడిపిలో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి ప్రభుత్వం వస్తేనే ఈ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం ప్రజలందరికీ అందుతుందని రేపు రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా నాకు సైకిల్ గుర్తు పైన ఎంపీ అభ్యర్థిగా ఉదయం శ్రీనివాస్ కు గాజు గ్లాస్ గుర్తుపైన ఓట్లు వేసి గెలిపించమని కోరుతున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఉచిత ప్రయాణంతో.. ఆటో కార్మికులు నష్టపోతారు



**గోకవరం, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి మేనిఫెస్టోలో ఆర్టీసీ ఫ్రీ సర్వీస్ పెట్టడం వల్ల ఆటో సంఘాలు కార్మికులు ఉపాధి కోల్పోతారని మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుకి జయ దుర్గ భవాని పాసింజర్ ఆటో యూనియన్ నాయకులు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఆర్టీసీ ఉచిత సర్వీస్ పెట్టిన ఆటో సంఘాల కార్మికులకి ప్రతి ఒక్కరికి ఉపాధి భరోసా కల్పిస్తానని నారా చంద్రబాబునాయుడు మాటిచ్చారని యూనియన్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ జయ దుర్గ భవాని పాసింజర్ ఆటో యూనియన్ ప్రెసిడెంట్ గవిని దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం

### రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కోరని బాలరాజ్



రాజేంద్రనగర్, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్): ప్రతిపక్షాల అబద్ధపు మాటలను తిప్పికొట్టి రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని గెలిపించి కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహుమతిగా ఇస్తామని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కోరని బాల్ రాజ్ అన్నారు.ఎంపీ ఎన్నికలు దగ్గర పడుతున్న నేపథ్యంలో రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఎర్రబోడ గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ ప్రభుత్వ ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు క్లుప్తంగా వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుపై ఓటు వేసి ఎంపీ రంజిత్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటరు మహాశయులను విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని విమర్శలు చేసినా వారి మాటలు నమ్మి మోసపోవద్దు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనతోనే ప్రజలు సుభిక్షంగా జీవించారని అన్నారు.ఈ ప్రచారంలో రాజేంద్రనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొక్క ప్రభాకర్ రెడ్డి, బుద్వేల్ విలేజ్ ప్రెసిడెంట్ కోరని శ్యామ్, మాజీ కౌన్సిలర్ కోరని దయానంద్,కోరని మహాత్మా,కోరని సదానంద్,కోరని నరేందర్, పెండ్యాల శ్రీధర్,సిహెచ్ అమర్నాథ్, జి.సి.ప్రకాష్, మహిళ కాంగ్రెస్ నాయకురాలు, ఉమామహేశ్వరి, గుంటి ఝాన్సీ,అంశమ్మ, పార్టీ నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తూర్పు అభ్యర్థిగా గుత్తుల నామినేషన్



**విశాఖపట్నం, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే తూర్పు నియోజకవర్గం ను కనీవినీ ఎరగని రీతిలో అభివృద్ధి చేస్తానని గుత్తుల శ్రీనివాస్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గా గుత్తుల శ్రీనివాస్ బుధవారం నామినేషన్ వేశారు. సీతమ్మధారలో ఆయన నివాసం నుంచి భారీ జన సందోహంతో ర్యాలీ చేపట్టారు. తప్పెట గుల్లు, కోలాటాలు, గుర్రాలు, కార్లు, ఆటోలతో ర్యాలీ నిర్వహించారు. సీతమ్మధార అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద క్రేన్ తో అభిమానులు గుత్తుల శ్రీనివాస్ కు భారీ గజమాల వేశారు. అనంతరం హెచ్ బి కాలనీ, హనుమంత వాక, ఆరిలోవ, విశాలాక్షి నగర్, ఎంవిపి, ఉడాపార్కు, ఆర్కే బీచ్, జిల్లా పరిషత్ మీదుగా కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గుత్తుల శ్రీనివాస్ మాట్లాడుతూ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ, మల్లిఖార్జున్ ఖర్గే, కేసి వేణుగోపాల్, మాణిక్ ఠాకూర్, మయప్పన్, వైయస్ షర్మిల, రఘువీరారెడ్డి, గిడుగు రుద్రరాజు, పల్లంరాజు రాకేష్ రెడ్డి, కుంకర పద్మశ్రీ, వేగి వెంకటేష్ ఇతర నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. తొలి నుంచి తాను కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని ప్రజలకు సేవ చేస్తున్నామన్నారు. తన సేవలను గుర్తించి పార్టీ నేడు తనను ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం కల్పించటం ఆనందం గా ఉంది. కాంగ్రెస్ హయాంలో తూర్పు నియోజకవర్గ అభివృద్ధి జరిగింది అన్నారు. నేటికీ అలాగే ఉంది అని తర్వాత వారు అభివృద్ధి చేసింది పెద్ద గా లేదన్నారు. బీసీ కులానికి చెందిన తాను తూర్పు నియోజకవర్గంలో అభివృద్ధికి స్థానిక ప్రజల సమస్యలు తీర్చేందుకు కృషి చేస్తామన్నారు. నగరంలో తూర్పు ప్రాంతంను ఆదర్శంగా తీర్చిదిద్దుతాం హామీ ఇచ్చారు. రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపి అభ్యర్థి సత్యా రెడ్డి, ఇతర నాయకులకు వర్జిపర్తి శ్రీనివాస్, బమ్మిడి గంగాధర్, శోడదాసు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి గ్రామ కార్యదర్శి రాజీనామా



**అయినవిల్లి, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** కోనసీమ జిల్లా అయినవిల్లికి చెందిన పెనుమాల నాగరాజు వైసీపీకి రాజీనామా చేశారు. పార్టీలో నల్లచెరువు గ్రామ శాఖ కమిటీలో గత కొన్నేళ్ళుగా ప్రధాన కార్యదర్శిగాను, అలాగే ఐదు సంవత్సరాలు వార్డు మెంబరు గాను సేవలు అందిస్తున్నాను. నేను పూర్తిగా దివ్యాంగుడైనప్పటికీ పార్టీ కోసం కష్టపడి పనిచేసాను. అధికారంలోకి వచ్చిన వెంటనే దివ్యాంగులకు అన్నివిధాలా ఆదుకొంటామని పాద యాత్రలో జగన్మోహన్ రెడ్డి మాకు హామీ యిచ్చారు. కాని ఇప్పటివరకు దివ్యాంగుల కోసం ఎక్కడా ఏవిధమైన సహకారాలు అందించలేదు. పెన్షన్ కూడా పెంచలేదు, ఇళ్ళ స్థలం యిచ్చి ఇళ్ళు కట్టి ఇస్తామని దివ్యాంగులమైన మాకు హామీ యిచ్చారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోలేదు. దివ్యాంగులకు ట్రై సైకిళ్ళ కోసం ఆన్లైన్లో అన్ని వివరములతో 40 వికలాంగుల దరఖాస్తులు చేయించినప్పటికీ నా వార్డులో ఏ ఒక్కరికీ కనీసం పిలుపు కూడా రాలేదు. ఖర్చులు, శ్రమ, సమయం దుర్వినియోగం తప్ప నా పరిధిలో ఎవరికీ ఈ ప్రభుత్వం నుండి ఏ ప్రయోజనం కలుగలేదు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వికలాంగులందరిదీ ఇదే పరిస్థితి. ఈ ప్రభుత్వం వచ్చినప్పటి నుండీ దివ్యాంగులకు కష్టాలు, కన్నీళు ౣ తప్ప మరే ప్రయోజనం అందలేదు. నా రాజీనామాతో నైనా ప్రభుత్వానికి కనువిప్పు కలుగుతుందని ఆశిస్తున్నాను అని పేర్కొన్నారు.

# వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎంవివి నామినేషన్



**విశాఖపట్నం, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** అభిమానుల, పార్టీ నాయకుల, కార్యకర్తల కేరింతలు, ఆనందోత్సాహాల మధ్య విశాఖ తూర్పు నియోజకర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎంవివి సత్యన్నారాయణ తన నామినేషన్ పత్రాలను కలెక్టర్ కార్యాలయం లోని తూర్పు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ కి సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో విశాఖ తూర్పు నియోజకవర్గ ప్రజలు తనను గెలిపిస్తే వారికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారి ఋణం తీర్చు కోవడానికి గట్టిగా ప్రయత్నిస్తా నన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉత్తరాంధ్ర వైఎస్ఆర్సిపి ప్రాంతీయ సమన్వయకర్త, రాజ్యసభ సభ్యులు వైవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ సంక్షేమానికి చిరునామాగా మారిన సీఎం జగన్ మోహనరెడ్డిని విశాఖ తూర్పు నియోజకవర్గ ప్రజలు తమ అమూల్యమైన ఓటు ద్వారా బలపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విశాఖ పార్లమెంట్ వైసిపి అభ్యర్థి బొత్స ఝాన్సి మాట్లాడుతూ విశాఖ ఎంపి వైసిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను, తూర్పు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎంవివి సత్యన్నారాయణను మంచి మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, స్మార్ట్ సిటీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గన్నమని వెంకటేశ్వరరావు, విశాఖ జిల్లా వైసిపి అధ్యక్షుడు కోలా గురువులు, పార్టీ నాయకుడు జీవి రామచంద్ర రావు, బిసి సంఘాల యువజన నాయకుడు ఆల్ల శివగణేష్, తూర్పు నియోజకవర్గ వైసిపి కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# గంభీరావుపేటలో చలివేంద్రం ప్రారంభం




**గంభీరావుపేట, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** మండల కేంద్రంలో సామాజిక కార్యకర్త, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహమ్మద్ హమీద్ తండ్రి స్వర్గీయ మహమ్మద్ ముస్తఫా కమల్ పాషా జ్ఞాపకార్థం చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. చలివేంద్రాన్ని పీసీసీ సీనియర్ అధికార ప్రతినిధి కటకం మృత్యుంజయ ప్రారంభించారు. ఈ సందర్భంగా మృత్యుంజయ మాట్లాడుతూ ప్రస్తుత వేసవికాలం తన జీవితకాలంలో ఎప్పుడు చూడలేదని భగభగ మండుతున్న భానుడిని చూస్తే బయటకు రాని పరిస్థితి ఇటువంటి పరిస్థితుల్లో గంభీరావుపేట ప్రయాణ ప్రాంగణం లో ప్రయాణికుల గంభీరావుపేట గ్రామ ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం నిజంగా అభినంద నీయమని ఇటువంటి సామాజిక కార్యక్రమాలలో యువత ముందు ఉండాలని స్వర్గీయ ముస్తఫా కమల్ పాషా ప్రభుత్వ ప్రధానాచార్యులుగా వివిధ పాఠశాలల్లో పనిచేసి చాలామంది విద్యార్థులను తీర్చిదిద్ది ఈ సమాజానికి బహుమతిగా ఇచ్చారని అటువంటి మహానుభావుని తనయుడిగా హమీద్ ఇటువంటి కార్యక్రమం చేపట్టడం బహుశా వారి తండ్రి ఇచ్చిన విద్యగా అభివర్ణించారు. హమీద్ లాంటి యువకులు ఈ సమాజానికి ఆదర్శవంతులు అని కొనియాడారు. ఇట్టి కార్యక్రమంలో చలివేంద్ర నిర్వాహకులు మొహమ్మద్ హమీద్ పట్టణ శాఖ అధ్యక్షుడు పాప గారి రాజు మండల ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ ఇస్మాయిల్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు వేషాల ఎంకటి గంజాడపు శంకర్ మల్యాల రాజ్వీర్ గోపగారి లక్ష్మీనారాయణ గుడికాడ బాలయ్య సయ్యద్ నుశ్రాతుల్లా జంగం రాజు శనిగరపు శంకర్ కొక్కు రాజాం బంగ్లా రాజు అవినాష్ చందు గౌడ్ శివ ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు సిద్ధం

### మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ గౌతమ్



**శామీర్ పేట, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజక వర్గం ఎన్నికల నిర్వహణలో భాగంగా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాకు వ్యయ, జనరల్, పోలీస్ పరిశీలకులుగా ఎన్నికల కమిషన్ నియమించిందని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ గౌతమ్ తెలిపారు. వ్యయ పరిశీలకులైన మనోజ్ అలోయిస్ లక్రా, ఐ ఆర్ ఎస్, ధృవ్ భోళా, ఐఏఅండ్ ఏ ఎస్, జనరల్ అబ్జర్వర్ గా డాక్టర్ ఎం ఎస్.ప్రియాంక శుక్లా పోలీస్ అబ్జర్వర్ గా డాక్టర్ రామేశ్వర్ సింగ్, ఐ పి ఎస్లు మర్యాద పూర్వకంగా కలిశారు. మల్కాజిగిరి జిల్లా లో ఎన్నికలకు సంబంధించిన అంశాలపై ప్రజలు, ప్రజా ప్రతినిధులు, ఆయా పార్టీల అభ్యర్థులు, ఎన్నికల పరిశీలకులకు సలహాలు,సూచనలు, ఫిర్యాదులు చేయదలచిన వారు ఈ ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చుని వ్యయ పరిశీలకులుగా మనోజ్ అలో ఈస్ లక్రా ఐ ఆర్ ఎస్, 7337047775, ధ్రువ భోళా ఐ ఎ అండ్ ఏ ఎస్, 7337047778, జనరల్ అబ్జర్వర్ డాక్టర్ ఎం ఎస్ ప్రియాంక శుక్లా 7337047776, పోలీస్ అబ్జర్వర్ డాక్టర్ రామేశ్వర్ సింగ్, 7337209990 ఫోన్ నెంబర్ లు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఎన్నికలకు సంబంధించి ఏవైనా సందేహాలు ఉంటె ఈ నంబర్లలో సంప్రదించి నివృత్తి చేసుకోవచ్చని తెలిపారు. వీరికి కలెక్టరేట్ లోని మొదటి అంతస్తులు ఎఫ్ -26 లో జనరల్, వ్యయ, పోలీస్ అబ్జర్వర్ అందుబాటులో ఉంటారని తెలిపారు. జనరల్ అబ్జర్వర్ డాక్టర్ ఎం ఎస్ ప్రియాంక శుక్లా ప్రతిరోజు ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు అందుబాటులో ఉంటారని తెలిపారు. జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పరిశీలకులకు ఎన్నికల రిటర్నింగ్ అధికారి వివరించారు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నుండి పార్లమెంట్ నియోజక వర్గానికి ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల వ్యయ, జనరల్, పోలీస్ పరిశీలకులు పరిశీలిస్తారని, ఎన్నికలు ముగిసేంత వరకు వీరు జిల్లాలో అందుబాటులో ఉంటారని తెలిపారు.



మల్కాజ్ గిరి పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థిగా రాగిడి లక్ష్మారెడ్డి నామినేషన్ సందర్భంగా బుధవారం దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని బండ్లగూడ నుంచి మీటింగ్ వెళ్ళిన బిఆర్ఎస్ నాయకులు కొత్త భాస్కర్ గౌడ్, తిరుపతి రెడ్డి, మద్ది పాండు గౌడ్, రాజు ముదిరాజ్, హరి గౌడ్, సత్యనారాయణ గౌడ్, శ్రీరాములు, సురేష్ యాదవ్, లక్ష్మీనారాయణ ముదిరాజ్, రెవత్ నాథ్, ఆనంద్ గౌడ్, కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

*-దమ్మాయిగూడ, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):*

## పచ్చ పార్టీలు చేసే అసత్య ప్రచారాలు నమ్మి మోసపోవద్దు...

### శ్రీరంగపట్నం గ్రామంలో చేరికల కార్యక్రమం పాల్గొన్న ఎమ్మెల్యే జక్కంపూడి రాజా



**కోరుకొండ, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** రాష్ట్రం బాగుండాలంటే మళ్లీ వైఎస్సార్ సీపీకే పట్టం కట్టాలని తూర్పుగోదావరి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, రాజానగరం శాసనసభ్యులు జక్కంపూడి రాజా పేర్కొన్నారు. కోరుకొండ మండలం శ్రీరంగపట్నం గ్రామంలో జనసేన పార్టీకి చెందిన ముఖ్య నాయకులు చందంనాని టిడిపి పార్టీకి చెందిన కర్రీ శ్రీనివాస్ నేడు ఎమ్మెల్యే జక్కంపూడి రాజా సమక్షంలో కండువాలు కప్పుకుని వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా జక్కంపూడి రాజా మాట్లాడుతూ రానున్న రోజుల్లో ప్రతిపక్ష పార్టీలు తమ కార్యాలయాలకు తాళాలు వేసుకునే సమయం ఆసన్నమైందన్నారు. ఫ్యాన్ స్పీడ్ కు ప్రతిపక్ష పార్టీలు విలవిలలాడుతు న్నాయన్నారు. రాష్ట్రంలో ఎన్నో విప్లవాత్మక సంస్కరణలు చేపట్టి, వాటిని అమలు చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్కే దక్కుతోందని చరిత్రలో నిలిచి పోయేలా ఐదేళ్ల పాలనలో సంక్షేమం, అభివృద్ధిని, సమపాళ్లలో అందజేసి,ప్రజల గుండెల్లో చెరగని, తరగని ముద్ర వేసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో దాడి వీరబాబు,దాడి శివాజీ, దాడి రాంబాబు,కె.ఆర్.జె రాజేష్, ఎంపీటీసీ నూకరాజు, వి.ఎల్.బి శివ,నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణతోనే.. ఉన్నతమైన లక్ష్యాలు సాధ్యం

### ఎన్ ఎం ఆర్ ఈ సి చైర్మన్ నల్ల మల్లారెడ్డి



**ఘట్ కేసర్, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** ఇంజనీరింగ్ విద్యార్థులు తమ జీవనశైలిలో క్రమ శిక్షణ, పట్టుదల, సమయ పాలనను అలవర్చుకుంటే ఉన్నత లక్ష్యాలను అధిగమించవచ్చని నల్ల మల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ నల్ల మల్లారెడ్డి తెలిపారు. మండల పరిధి దివ్యానగర్ లోని నల్ల మల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం 13వ పారిశ్రామిక సంస్థ పరిశోధన సమావేశం (ఐ.ఐ.ఆర్.యం) ఘనంగా జరిగింది. విద్యార్థులు నిరంతరం శ్రమించి నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టి అత్యున్నతమైన స్థానాలకు చేరుకోవాలని చెప్పారు. ఈ పారిశ్రామిక సమా వేశానికి ప్రముఖ కంపెనీలకు చెందిన వ్యవస్థాపకులు, మేనేజర్లు, హెచ్.ఆర్ మేనేజర్లు పాల్గొన్నారు. వారిలో డి.ఎక్స్.సి టెక్నాలజీస్, కాగ్నిజెంట్, గ్రేజియసీ టెక్నాలజీస్ ప్రై. లిమిటెడ్, ఏ.కే.ఆర్ బిల్డర్స్ అండ్ డెవలపర్స్, యన్. ఐ.సి.యం. ఏ.ఆర్, జెన్ టెక్నాలజీస్ లిమిటెడ్, యైజెన్ ల్యాబ్స్, సత్వ బయోలాజికల్ లిమిటెడ్, రమేష్ రామక్రిష్ణ ఇంజనీరింగ్ వర్క్స్, నిఖిత ఇండస్ట్రీస్ లిమిటెడ్, నవనామి గ్రూప్. ఉస్మానియ యూనివర్సిటీ బిజినెస్ ఇంక్యూబేటర్ ల ప్రతినిధులు తమ అనుభవాలను విద్యార్థులకు వివరించారు.. కళాశాల డైరెక్టర్ నల్ల దివ్య కంపెనీ ప్రతినిధులకు కళాశాల తరపున జ్ఞాపికలు బహూకరించారు. ప్రిన్సిపల్ ది.యం.యస్. వి.రమేష్, యం.బి.ఎ.విభాగం అధిపతి ఏ.రాజశేఖర్, కళాశాల అధ్యాపకులు, విద్యారంగ, పారిశ్రామిక, సాంకేతిక నిపుణులు పాల్గొన్నారు.

## జహీరాబాద్ లో కాంగ్రెస్ అభ్యర్థి నామినేషన్



**జహీరాబాద్, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి సురేష్ శెట్కార్ నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. నామినేషన్ సందర్భంగా కార్యకర్తలు ప్రతినిధులు సంగారెడ్డిలో భారీ ర్యాలీగా వెళ్లి సురేష్ కుమార్ శెట్కార్ నామినేషన్ వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు నారాయణఖేడ్ ఎమ్మెల్యే డా.సంజీవరెడ్డి మాజీ ఎమ్మెల్యే ఏనుగుల రవీందర్ రెడ్డి కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కైలాష్ సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షు రాలు నిర్మల జగ్గారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల మనిషి పైళ్ల మల్లారెడ్డి

## వర్ధంతి సభలో సిపిఎం నేతల నివాళులు



**వలిగొండ, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం భూస్వామ్య కుటుంబంలో పుట్టి పెరిగిన తన తండ్రి పైళ్ల పద్మా రెడ్డి స్ఫూర్తితో చిన్నతనం నుండే ఎర్ర జెండా పట్టి జీవితాంతం ప్రజల కోసం పనిచేసిన గొప్ప వ్యక్తి పైళ్ల మల్లారెడ్డి అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు,సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య,మండల కార్యదర్శి సిర్పంగి స్వామి అన్నారు. బుధవారం సుంకి శాల గ్రామంలో మాజీ సర్పంచ్ అమరజీవి పైళ్ల మల్లారెడ్డి 18వ వర్ధంతి కార్యక్రమం సిపిఎం గ్రామ శాఖ, కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన వారు మాట్లాడుతూ పైళ్ల మల్లారెడ్డి సాయుధ పోరాట వారసత్వాన్ని పునికి పుచ్చుకొని చిన్నతనం నుండే సిపిఎం ప్రజా ఉద్యమాల్లో పాల్గొని నిరంతరం ప్రజల కోసం అనేక ఉద్యమాలు నిర్వహించి గ్రామానికి సర్పంచ్ గా పని చేస్తూ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారన్నారు రైతుల కోసం సాగునీటి కాలువలను సాధించేందుకు,ప్రజలకు తాగునీరు అందించేందుకు మౌళిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేశారని గుర్తు చేశారు. ముఖ్యంగా పేద విద్యార్థులకు ఉపయోగపడే శ్రీవెంకటేశ్వర పాఠశాల, కళాశాల భవనాలను వలిగొండ మండల కేంద్రంలో ఎన్నారై మల్లారెడ్డి సహకారంతో నిర్మించేందుకు ప్రత్యేక కృషి చేశారన్నారు. ఆయన స్ఫూర్తితో వారి కుమారుడు కోడలు గ్రామ సర్పంచ్ గా ఆయన అడుగుజాడల్లో గ్రామ అభివృద్ధి కోసం కృషి జరిపారని తెలిపారు వారి ఆశయ సాధన కోసం సిపిఎం కార్యకర్తలు,గ్రామ ప్రజలు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ పైళ్ల సంధ్యారాణి ఉపేందర్ రెడ్డి సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్, మండల కమిటీ సభ్యులు కొండే కిష్టయ్య,కవిడే సురేష్ శాఖ కార్యదర్శి గూడూరు వెంకట నరసింహారెడ్డి,పిఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు వలిగొండ పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి వేముల నాగరాజు,పిఎన్ఎం మండల నాయకులు కొమ్ము స్వామి,రాదారపు మల్లేశం, శాఖ సహాయ కార్యదర్శి మంగ బాలయ్య నాయకులు పోలపల్లి పెద్ద స్వామి,జెట్ట యాదగిరి,మంగ పాండు,గోపగాని కుమార్, పోలేపల్లి రాములు, కాటేపల్లి పాండు,మొగిలిపాక బొందయ్య,యాదయ్య, మూకాటపల్లి వెంకటేశం ఈర్లపల్లి నరసింహ, బోదాసు సోములు, వేముల రాములు,చింతల నర్సింహ వేముల జ్యోతి బస్ తదితరులు పాల్గొన్నారు.

### వడదెబ్బతో అప్రమత్తం..

## చిన్నపిల్లల వైద్య నిపుణులు డా.టి.ఆనంద్



**వికారాబాద్, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** ఎండ తీవ్రత అధికంగా ఉంది కావున వడదెబ్బకు గురికాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ టి.ఆనంద్ వెల్లడించారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలోని జనరల్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రామచంద్రయ్య నేతృత్వంలో అనారోగ్యంతో ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని చిన్నపిల్లల వైద్యనిపుణులు డాక్టర్ టి. ఆనంద్ తెలిపారు. ఉష్ణోగ్రత శాతం 45 డిగ్రీలు కొనసాగుతుందని వాతావరణ శాఖ అధికారులు తెలుపుతున్నారన్నారు. కావున ఈ పరిస్థితుల్లో వడదెబ్బకు గురి అయ్యే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ఈ అత్యంత ఉష్ణోగ్రతతో పెద్దలతో పాటు, చిన్నారులకు సైతం తదితర అనారోగ్య సమస్యలు ఏర్పడతాయని అన్నారు. ఎండలతో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వడదెబ్బ లక్షణాలు.. విపరీతమైన తలనొప్పి, తల తిరగడం, వాంతులు, చెమట రాకపోవడం, శరీరమంతా పొడిబారడం, శరీరం వేడి తాపానికి గురి కావడం, తదితర లక్షణాలు తెలిపారు. పైన సూచించిన లక్షణాలను నిర్లక్ష్యం వహిస్తే ఫిట్స్ రావడం, మనిషి కోమాలోకి వెళ్లడం, తద్వారా ప్రాణాంతకం అయ్యే పరిస్థితి దాపురిస్తుందని సూచించారు. ఆరోగ్య జాగ్రత్తలు.. మధ్యాహ్నం 12 గంటల నుండి మూడు గంటల వరకు ప్రయాణించకపోవడం ఉత్తమమని వెల్లడించారు. అత్యవసర పరిస్థితిలో ప్రయాణించవలసి వస్తే తగు ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని సూచించారు. మంచినీరు అధికంగా త్రాగడం, కొబ్బరి నీరు త్రాగడం, పండ్ల రసాలు సేవించడం, నిమ్మకాయ రసం, మజ్జిగ తీసుకోవాలన్నారు. తీసుకోకూడని పానీయాల గురించి పేర్కొన్నారు. కూల్ డ్రింక్స్, ఐస్ క్రీమ్ లు అస్సలు తీసుకోకూడదని హెచ్చరించారు. వడదెబ్బ లక్షణాలు కనిపించిన వెంటనే నివారణలో భాగంగా ప్రాథమికంగా తడి బట్టతో ఒళ్లంతా తుడవడం చల్లని ప్రదేశంలో తగిన గాలి తగిలేటట్లు మనిషి విశ్రాంతి తీసుకునేటట్లు చూడడం, నీరు త్రాగించడం, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్ నీటితో కలిపి త్రాగించాలన్నారు. కొంచెం ఆరోగ్యం కుదుటపడ్డాక డాక్టర్లను సంప్రదించి, డాక్టర్ల సూచనల ప్రకారం వైద్య సేవలు పొందాలన్నారు. డాక్టర్ల సూచనల ప్రకారం అందరూ ఆరోగ్య జాగ్రత్తలు పాటించి, ప్రజలందరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ఆరోగ్య జాగ్రత్తలు పాటిస్తే వడదెబ్బకు గురికాకుండా ఉంటామని ప్రజలకు భరోసా కల్పించారు.

## ప్రభుత్వ కళాశాలలో మెరుగైన ఫలితాలు







పెద్దపల్లి, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్): ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్ ఫలితాలలో పెద్దపల్లి జిల్లాలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు మెరుగైన ఫలితాలు సాధించాయని జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి కల్పన బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సర పరీక్ష ఫలితాలలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు 48.95 ప్రైవేట్ జూనియర్ కళాశాలలు 43.36 ద్వితీయ సంవత్సర పరీక్ష ఫలితాలలో ప్రభుత్వ కళాశాలలో 60.6 ప్రైవేటు కళాశాలలో 44.6 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. కమాన్ పూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివిన ఆర్ శ్రీనిధి జిల్లా టాపర్ గా నిలిచి 1000 మార్కులకు గాను 985 మార్కులు సాధించిందని అదే విధంగా మొదటి సంవత్సరపు ఇంటర్ ఫలితాలలో గోదావరిఖని జూనియర్ కాలేజ్ కు చెందిన మునజ్జ అనే విద్యార్థిని 500 మార్కుల గాను 493 మార్కులు మరో విద్యార్థిని కే.స్ఫూర్తి 486 మార్కులు సాధించారని అన్నారు. అలాగే మంథనిలోని తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారని ప్రథమ సంవత్సరంలో ఎంపిసి 470 మార్కులకు గాను సిహెచ్.సాహిత్య ఆర్. వైష్ణవి లకు 441 మార్కులు టి.సౌజన్య 430 మార్కులు బైపిసి 440 మార్కులకు గాను బి.మనుష ఎన్.హర్షిత ఎం.లిపిక 432 మార్కులు, కే.గ్రేస్ 430 మార్కులు సాధించారని అన్నారు. ద్వితీయ సంవత్సర పరీక్ష ఫలితాలలో ఎంపిసిలో 1000 మార్కులకు గాను ఎన్.అక్షిత 972 మార్కులు కె.లతా దేవి 935 మార్కులు, బైపిసిలో 1000 మార్కులకు గాను ఎం.డి సానియా 980 మార్కులు, నైనా అన్జుమ్ 975 మార్కులు సాధించారని ఆ ప్రకటనలో తెలిపారు.

## పకడ్బందీగా ధాన్యం కొనుగోలు

### అదనపు కలెక్టర్ జివి.శ్యామ్ ప్రసాద్ లాల్



**పెద్దపల్లి, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** ధాన్యం కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ ధర్మారం మండల కేంద్రంలో దొంగతుర్తి గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని చివరి గింజ వరకు నాణ్యమైన ధాన్యాన్ని పూర్తి స్థాయిలో మద్దతు ధరపై కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ట్యాబ్ లలో నమోదు చేసి రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చూడాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు కేంద్రాల నుంచి సంబంధిత మిల్లర్లకు తరలించాలని, రైస్ మిల్లు వద్ద ఎట్టి పరిస్థితుల్లో ధాన్యం కోత కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించే వరకు పూర్తి బాధ్యత ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకే ఉంటుందని, అకాల వర్షాల కారణంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం తడిసిపోకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన మేర టార్పాలిన్ కవర్లు అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై జిల్లా మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి సంబంధిత శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఆర్ఆర్ఆర్ నామినేషన్ దాఖలు

### రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి



**ఖమ్మం, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ పార్టీ ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామ సహాయం రఘు రాం రెడ్డి గురువారం ఖమ్మం కలెక్టరేట్ లోని ఏఓ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేస్తారని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు రేణుక చౌదరి,కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ , ఎమ్మెల్యేలు,ఇతర ప్రజా ప్రతినిధులు తదితరుల సమక్షంలో నామినేషన్ వేయనున్నట్లు పేర్కొన్నారు. నామినేషన్ సందర్భంగా ఉదయం 10 గంటలకు నగరంలోని కాల్వొడ్డు నుంచి ర్యాలీ బయలుదేరి మధ్యాహ్నం 2 గంటల వరకు కొనసాగుతుందని పొంగులేటి తెలిపారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని మంత్రి పొంగులేటి పిలుపునిచ్చారు.

## బిఆర్ఎస్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన నామా



**ఖమ్మం, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** ఖమ్మం బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థిగా నామా నాగేశ్వరరావు నామినేషన్ దాఖలు చేశారు. రిటర్నింగ్ అధికారి గౌతమ్ కు నామినేషన్ పత్రాలు అందించారు. మూడు సెట్ల నామినేషన్ పత్రాలను నామా నాగేశ్వరరావు దాఖలు చేశారు. నామా వెంట మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, ఎంపిలు వద్దిరాజు రవిచంద్ర, బండి పార్థసారథి రెడ్డి, జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య, కందాళ ఉపేందర్ రెడ్డి, మదన్ లాల్, కొండబాల కోటేశ్వరరావు, తదితరలు ఉన్నారు.

## ఆడారి గెలుపుకు టిడిపి సాయం



**విశాఖపట్నం, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** విశాఖ వెస్ట్ నియోజకవర్గంలో వైసిపి గెలుపు ఖాయం గా ఉంది. మొన్న జరిగిన జగన్ సభలో జన నీరాజనాలు పట్టే విధానం లో ఓ వెలుగు కిరణంలా ఆడారి ఆనంద్ కనిపించారని ప్రజలు గుసగుసలాడ కుంటున్నారు. టిడిపి లో ఓటమి తెలియని గణ బాబు ఈ సారి విజయం సొంతం చేసుకుంటారు అని అనుకున్న , ఇప్పుడు ఆ ప్రాంతం లో కూటమితో కూడలేని వారు ఆడారి ఆనంద్ గెలుపు కు కృషి చేస్తున్నట్టుగా ప్రచారం కు గణ బాబు దూరంగా ఉండటం అద్దం పడుతుంది. గణబాబుకు కావాల్సిన వర్గం ఇప్పుడు ఆడారి ఆనంద్ వెంట తిరుగుతున్న వారిని వెనక్కు పిలవని స్థితిలో ఉన్నారు, అన్నీ కోణాలలో చూస్తూ ఉంటే టిడిపి కనిపించకుండా ఆడారి గెలుపుకు సహకరిస్తుంది.

## హాలిడేస్ కోసం... 'మేక్ మై ట్రిప్' మొదటి ఎడిషన్

**హైదరాబాద్ ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** భారత దేశపు ప్రయాణికుల ప్రవర్తనలను ఒక చోట చేర్చి ఇండియా ట్రావెల్ ట్రెండ్స్ తమ మొదటి ఎడిషన్ ను తెచ్చిందని మేక్ మై ట్రిప్ గ్రూప్ సీఈఓ, సహ–స్థాపకులు రాజేష్ మగో బుధవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. హాలిడేస్ లో ఆధ్యాత్మిక ప్రశాంతతకు, జాతీయ, ప్రాంతీయవారీ రెండిటి దృష్ట్యా లక్షలాది ప్రయాణాల నుండి ప్రముఖ ట్రెండ్స్ దీనిలో ఉన్నాయన్నారు. పర్యటక రంగంలో భారత దేశం ఒక బలీయమైన శక్తిగా అభివృద్ధి చెందుతుందన్నారు. డొమేస్టిక్, అంతర్జాతీయంగా భవిష్య పర్యటకాన్ని రూపు దిద్దడంలో సహాయ పడటానికి అభివృద్ధి చెందుతున్న భారత దేశపు ప్రయాణికుల ప్రవర్తనలను అర్థం చేసుకోవడం ప్రధానం అన్నారు. డొమేస్టిక్ విమానాల కోసం ప్రయాణికులు అత్యంత చురుకుగా ముందస్తుగా సీట్స్ ఎంపిక చేస్తున్నారని చెప్పారు. ప్రత్యామ్నాయ వసతి కోసం దక్షిణాది రాష్ట్రాలకు అత్యధిక ప్రాధాన్యత ఉందన్నారు. సగం మంది డొమేస్టిక్ ప్రయాణికులు గదికి మాత్రమే ప్రాధాన్యత ఇచ్చారని పేర్కొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన జక్కంపూడి



**కోరుకొండ ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** ఇటీవల కాలంలో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను బుధవారం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా పరామర్శించి ప్రగడ సానుభూతిని తెలియజేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మేడ గురుదత్త ప్రసాద్ తల్లి ఇటీవల కాలంలో మృతి చెందిన సందర్భంగా వారి కుటుంబ సభ్యులను నేడు పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. రాజానగరం అగ్రహారం నందు చల్ల శ్రీను కుమారుడు ఇటివల కాలంలో మృతి చెందిన సందర్భంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నరేంద్రపురం గ్రామం నందు దాకవరపు చంద్రరావు కుమారుడు,అదే గ్రామానికి చెందిన శివాజీ, పిల్లి వనమాయ్య పైయిన నూకరాజు ఇటీవల కాలంలో మృతి చెందిన సందర్భంగా వారీ స్వగృహానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. చక్రద్వారా బంధం గ్రామం నందు సోడసాని తాతబ్బాయి అల్లుడు ప్రగడ నాగభూషణం ఇటీవల కాలంలో మృతి చెందిన సందర్భంగా వారి కుటుంబ సభ్యులు పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## అజాంపురలో పర్యటించిన ఎమ్మెల్యే



**అజాంపూర, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** అజాంపుర దివిజన్ పరిది లో మలక్ పేట్ ఎమ్మెల్యే అహ్మద్ బీన్ అబ్దుల్లా బలాల బుధవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా ఎంఐఎం ఎంపీ అభ్యర్థి అసదుద్దీన్ ఓవైసీ కి మద్దతుగా ప్రచారం చేశారు. ఎంపీ గా అసదుద్దీన్ ఓవైసీ చేసిన సేవలకు సంబంధించిన కరపత్రాలు పంపిణీ చేశారు. మరోసారి అసదుద్దీన్ ఒవైసీ మద్దతు ఇచ్చి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ప్రచారంలో స్థానిక కార్పొరేటర్ షేక్ అబ్రహం ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమర్నాథ్ గెలుపునకు తరలిన వైసీపీ శ్రేణులు



**గాజువాక, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** గాజువాక పరిధి 76వ వార్డు నడిపూరు పెదగంట్యాడ జంక్షన్ కొత్త గాజువాక మీదుగా తాసిల్దార్ కార్యాలయం వరకు దొడ్డి రమణ ఆధ్వర్యంలో ఆ వార్డ్ నుండి అధిక సంఖ్యలో అభిమానులు కార్యకర్తలు నామినేషన్ ర్యాలీలో పాల్గొన్నారు.దొడ్డి రమణ మాట్లాడుతూ కాబోయే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి,గాజువాక నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి గుడివాడ అమర్నాథ్ గెలుపు ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు.వైసిపి శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ముస్లింలకు మేము వ్యతిరేకం కాదు కేంద్రమంత్రి:




**విశాఖపట్నం, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** విశాఖ మేధావులతో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాధ్ సింగ్ బుధవారం సమావేశమయ్యారు. ఈ సమావేశంలో విశాఖ టిడిపి ఎంపీ అభ్యర్థి భరత్ ఉత్తర బిజెపి అభ్యర్థి విష్ణుకుమార్ రాజు పాల్గొన్నారు. రాజ్ నాథ్ సింగ్ మాట్లాడుతూ కుల రాజకీయాలను కాంగ్రెస్ పెంచి పోషించిందని తాము ముస్లింలకు వ్యతిరేకంగా ఉన్నామని కాంగ్రెస్ ప్రచారం చేస్తుందన్నారు. తెలుగు బిడ్డ పీవీ నరసింహారావుకు భారతరత్న ఇచ్చి గౌరవించింది బిజెపి నె అన్నారు

## ఇంటర్ లో సత్తా చాటిన స్ఫూర్తి విద్యార్థులు



**మేడ్చల్, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** బుధవారం వెలువడిన ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో మేడ్చల్ పట్టణంలోని స్ఫూర్తి కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ గ్రూపులో ఎస్. కీర్తన కు 470 మార్కులకు గాను 464, మోహన్ పటార్ 464, లోహిత్ 463, దేవిక 462, బైపీసీలో 440 మార్కులకు గాను 420, సి ఈ సి గ్రూపులో ఎన్. మల్లిక 500 మార్కులకు గాను 475 మార్కులతో సత్తా చాటారు. ద్వితీయ సంవత్సరం ఇంటర్ ఫలితాల్లో బైపిసి గ్రూపులో అర్షియ 986, శ్రీ మన్విత 984,ఎంపీసీ గ్రూపులో లక్ష్మి కచవ 984 మార్కులతో ప్రభంజనం సృష్టించారు. వీరందరిని కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, అభినందించారు.

## ఇంటర్ లో కీర్తన ప్రతిభ



**మేడ్చల్, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** ఇంటర్ ప్రథమ సంవత్సరం ఫలితాల్లో మేడ్చల్ మున్సిపాలిటీ నాలుగవ వార్డు కిష్టాపూర్ చెందిన షానాల కీర్తన ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణురాలైంది. మొదటి సంవత్సరం ఎంపీసీ గ్రూపులో 470 మార్కులకు గాను ఆమె 464 మార్కులతో కళాశాలలోనే మొదటి ర్యాంకు సంపాదించుకుంది. పట్టణంలోని స్ఫూర్తి కళాశాలలో విద్యను అభ్యసిస్తూ తల్లిదండ్రులు, అధ్యాపకుల ప్రోత్సాహంతో కష్టపడి చదివి తాను ఈ ర్యాంకు సాధించడం జరిగిందని తెలిపింది. భవిష్యత్తులో ఐఐటిలో సీట్ సాధించి సాఫ్ట్ వేర్ రంగంలో మంచి ఉద్యోగం సాధించాలనేదే తన లక్ష్యమని అన్నారు.

నామమాత్రపు ప్రచారంలో నేతలు..

# హేమా హేమి ప్రచారంలో చిత్తుకానన్న బిజెపి

**అంబర్ పేట్, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** లోక్ సభ ఎన్నికలు సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో మూడు ప్రధాన పార్టీలకు సవాలుగా మారాయి. ఈ ఎన్నికల్లో సెట్టింగ్ ఎంపీ కిషన్ రెడ్డి బిజెపి అభ్యర్థిగా, మాజీ మంత్రి,ఎమ్మెల్యే దానం నాగేందర్ కాంగ్రెస్ అభ్యర్థిగా, మాజీ మంత్రి, ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. సిటింగ్ ఎంపీ కిషన్ రెడ్డి మినహా మిగతా ప్రధాన పార్టీల నుండి పార్లమెంట్ కు కొత్త అయినా వీరిద్దరూ నాలుగైదు పర్యాయాలుగా ఎమ్మెల్యేలుగా ప్రాతినిధ్యం వహించిన వారే. ఈ సారి బిజెపి,కాంగ్రెస్, బిఆర్ఎస్ ల నుంచి ముగ్గురూ బలమైన అభ్యర్థులు పోటీ చేస్తుండడం ఎన్నికలు రసవత్తరంగా జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. సిట్టింగ్ ఎంపీ కిషన్ రెడ్డిని బిజెపి అధిష్టానం వర్గం ముందుగానే అభ్యర్థిగా ప్రకటించడంతో ఆయన ఇప్పటికే ఒక రౌండ్ ఎన్నికల ప్రచారాన్ని పూర్తిచేశాను. 8 నియోజకవర్గాల్లో కిషన్ రెడ్డి పాదయాత్రలు, ర్యాలీలు, జీప్ యాత్రల పేరుతో ప్రచారాన్ని కానిచ్చారు. అలాగే నియోజకవర్గాల్లోని ముఖ్య నాయకులు, కార్యకర్తలతో ఒక దఫా కిషన్ రెడ్డి సమావేశాలు పూర్తిచేసి ఓటింగ్ శాతం పెంచేలా పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పద్మారావు గౌడ్ నియోజకవర్గాల వారీగా ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశాలు నిర్వహిస్తూ ప్రచారంపై పార్టీ శ్రేణులకు సూచనలు చేశారు. అధికార కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థి నాగేందర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ముఖ్య నాయకులు, కార్యకర్తలను వ్యక్తిగతంగా కలుసుకుంటూనే పార్టీ శ్రేణులతో అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా సభలు, సమావేశాలు ఏర్పాటుచేస్తున్నారు. అయితే సెట్టింగ్ ఎంపీ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పై పార్లమెంట్ నియోజకవర్గ ఓటర్లలో చాలావరకు వ్యతిరేకత కనిపిస్తుంది. ఎంపిగా ఎన్నికైన ఐదేళ్ల కాలంలో ఆయన ఢిల్లీకి పరిమితమై, ప్రజా సమస్యలను పట్టించుకోలేదనే అపవాదును మూటగట్టుకున్నారు. ప్రజల్లో ఉన్న ఈ వ్యతిరేకత ఎన్నికలను ఎంతవరకు ప్రభావితం చేస్తుందో వేచి చూడాలి.







అదేవిధంగా గత అసెంబ్లీ ఎన్నికల్లో ఖైరతాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించిన దానం నాగేందర్, పార్లమెంటు ఎన్నికలకు ముందు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకొని టికెట్ సాధించారు. సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ పార్టీలో ఎంతోమంది సీనియర్ నాయకులు ఉండగా, పార్టీ మారిన దానంకు టికెట్ ఇవ్వడంపై కార్యకర్తలు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో దానం గెలుపుకు కార్యకర్తలు ఎంతవరకు సహకరిస్తారో వేచి చూడాల్సింది. అదేవిధంగా సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గానికి పరిమితమైన బిఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు గౌడుకు ఇతర నియోజకవర్గాల్లోని నాయకులు, కార్యకర్తలతో పరిచయాలు లేవు. కేవలం పార్టీ సింబల్ పై ఆధారపడి పోటీ చేస్తున్న పద్మారావు గౌడ్ విజయానికి కార్యకర్తలు ఎంత మేరా సహకరిస్తారో చూడాల్సింది. ఇదిలా ఉండగా మూడు ప్రధాన పార్టీల అభ్యర్థులు ప్రచారంలో తామే ముందున్నామని ఎవరికి వారు చెబుతున్న, క్షేత్రస్థాయిలో పరిస్థితులు అందుకు విరుద్ధంగా ఉన్నాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన ఓట్లు, ప్రస్తుతం చోటు చేసుకుంటున్న మార్పులతో ఎంత మేరకు అధిక ఓట్లు సాధించుకోవచ్చో ఆయా పార్టీలు లెక్కలు చేసుకుంటున్నాయి. ఏ పోలింగ్ బూత్ లో తమ పార్టీ బలం ఎంత ఉంది ఎక్కడ వ్యతిరేకత ఉందో ఆయా పార్టీలు తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నాయి. సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం లో 21 లక్షల ఓటర్లు ఇదిలా ఉండగా కీలకమైన సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో దాదాపు 21 లక్షల ఓటర్లు ఉన్నారు. ఈ స్థానం నుంచి 2019లో జరిగిన లోక్ సభ ఎన్నికల్లో 9,15,106 ఓట్లు(46.49 శాతం) పోలయ్యాయి. ఎన్నికలు బిజెపి అభ్యర్థికి 3,84,780ఓట్లు, బిఆర్ఎస్ అభ్యర్థికి 3,22,686 ఓట్లు, కాంగ్రెస్ అభ్యర్థికి 1,73,229 ఓటు పోలయ్యాయి. దీంతో ఈ ఎన్నికలు బిజెపి అభ్యర్థి కిషన్ రెడ్డి తన సమీప ప్రత్యర్థి బిఆర్ఎస్ అభ్యర్థి సాయికిరణ్ యాదవ్ పై 62,114 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. అయితే ఈసారి ఎన్నికల్లో ఓటర్ దేవుళ్ళు ఏ పార్టీని ఆశీర్వదిస్తారో చూడాల్సింది. ప్రధానంగా సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో బీసీ ఓటర్లు అత్యధికంగా ఉన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ నుంచి బీసీ అభ్యర్థులు, బిజెపి నుంచి అగ్రవర్ణానికి చెందిన అభ్యర్థి పోటీ చేస్తుండడంతో బీసీలు ఎటువైపు మొగ్గు చూపుతారో వేచి చూడాలి. అదేవిధంగా మైనార్టీ ఓటర్లు కాంగ్రెస్, బిఆర్ఎస్ లలో ఎటువైపు మొగ్గు చూపుతారో వేచి చూడాల్సి ఉంది.

## ఆలయంలో పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే



**పెద్దపల్లి, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో అంగరంగ వైభవంగా జరుగుతున్న శ్రీయోగానంద లక్ష్మి నరసింహ స్వామి వారి జాతర మహోత్సవంలో ఎమ్మెల్యే విజయరమణారావు సతీమణితో పాల్గొన్నారు. ఆలయంలో పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించిన పిదప విజయరమణ రావు మాట్లాడుతూ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని అలాగే ఆ లక్ష్మీ నరసింహ స్వామి కృపా కటాక్ష ప్రజలపై ఉండాలని అలాగే లక్ష్మి నరసింహ స్వామి జాతర వచ్చిన భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు. తదుపరి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన చలివేంద్ర కేంద్రన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## బంగారం ధరలకు స్వల్పంగా బ్రేక్

### అతర్జాతీయ ప్రభావంతో దిగివచ్చిన రేట్లు

**న్యూఢిల్లీ,ఏప్రిల్24(నిఘా న్యూస్):** బంగారం కొనుగోలుదారులకు కొంత ఊరట దక్కింది. ఇన్నాళ్లూ భారీగా పెరిగిన బంగారం ధరకు కాస్త బ్రేక్ పడింది. అంతర్జాతీయంగా గిరాకీ తగ్గడంతో పసిడి ధర దిగి వచ్చింది. అంతర్జాతీయ విపణిలో బంగారం ధర క్షీణించడంతో దేశీయంగా వెయ్యి రూపాయలకు పైనే తగ్గింది. మంగళవారం రాత్రి 8 గంటల సమయానికి బులియన్ మార్కెట్లో 10 గ్రాముల స్వచ్ఛమైన పసిడి (24 క్యారెట్లు) ధర రూ.74,300గా (పన్నులు కలుపుకొని) ఉంది. వెండి కిలో ధర సైతం రూ.2 వేల వరకు తగ్గింది. 83,300 వద్ద కొనసాగుతోంది. ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధర ఔన్సు 2322 డాలర్లుగా ఉంది. ఒక్కరోజులోనే దాదాపు 50 డాలర్లకు పైగా తగ్గింది. పశ్చిమాసియాలో ఇరాన్- ఇజ్రాయెల్ మధ్య ఘర్షణలు ఇటీవల పసిడి ధరలకు రెక్కలు రావడానికి కారణమయ్యాయి. దీంతో సురక్షిత పెట్టుబడి సాధనంగా భావించి బంగారంవైపు మదుపరులు దృష్టి సారించారు. ప్రస్తుతం ఘర్షణలు తగ్గుముఖం పట్టడం, అమెరికా ఫెడరల్ రిజర్వ్ మరికొంత కాలం పాటు అధిక వడ్డీ రేట్లను కొనసాగించే అవకాశాలు కనిపిస్తుండడంతో పసిడికి గిరాకీ తగ్గింది. రిస్క్‌తో కూడిన పెట్టుబడిన సాధనాల వైపు మదుపరులు పెట్టుబడులు మళ్లిస్తుండడం, గరిష్ఠాల వద్ద లాభాల స్వీకరణకు ట్రేడర్లు మొగ్గు చూపడంతో బంగారం ధర తగ్గడానికి కారణమని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీలో సీనియర్ అనలిస్ట్ సౌమిల్ గాంధీ పేర్కొన్నారు.

## వైకాపా ప్రలోభాలకు దూరంగా ఉండండి

### ప్రచారంలో పురందేశ్వరి పిలుపు

**రాజమండ్రి,ఏప్రిల్24(నిఘా న్యూస్):** అధికార పార్టీ ప్రలోభాలకు ప్రజలు దూరంగా ఉండాలని ఏపీ బీజేపీ చీఫ్ దగ్గుబాటి పురందేశ్వరి కోరారు. బుధవారం గోపాలపురం మండలంలో విస్తృతస్థాయిలో ప్రచారం చేస్తున్న బీజేపీ రాజమహేంద్రవరం పార్లమెంటరీ అభ్యర్థి పూరందేశ్వరికి తెలుగు మహిళలు హారతులు పట్టారు. ఈ సందర్భంగా పురందేశ్వరి మాట్లాడుతూ.. ఐదు సంవత్సరాలు నియోజవర్గంలో చేసిన అభివృద్ధి ఏమీ లేదని విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అక్రమ సంపాదనపై దృష్టి తప్ప, అభివృద్ధిపై దృష్టి పెట్టలేదని ఆగ్రహించారు. దళిత యువకులకు మృతికి కారణమైన హోం మంత్రి వనితను ప్రజల తిప్పికొట్టాలన్నారు. ఫ్లెక్సీల విషయంలో దళిత యువకుడు బలవన్మరణానికి హోంమంత్రి కారణ మయ్యారని మండిపడ్డారు. కేంద్రంలో రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వస్తే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. గోపాలపురం నియోజవర్గ పరిధిలో ఎన్నో ఏళ్లుగా ఉన్న స్మశాన భూముల సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రాజమండ్రి పార్లమెంటు పరిధిలో ఉన్న ఎన్డీఏ కూటమి ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థులు అందరిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. వైసీపీ నాయకుల ప్రలోభాలకు, బెదిరింపులకు ప్రజలు లొంగవద్దన్నారు. మే 13న స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించు కోవాలని పురందేశ్వరి వినతి చేశారు. కాగా.. పురందేశ్వరితో పాటు గోపాలపురం నియోజకవర్గం కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి మద్దిపాటి వెంకటరాజు కూడా జిల్లా విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రచార కార్యక్రమంలో భారీగా కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


## మల్కాజ్ గిరిలో సునీత రెడ్డి విజయం ఖాయం



### ఉప్పల్ నియోజకవర్గం ఇంఛార్జి మందముల పరమేశ్వర్‌రెడ్డి

**రామంతపూర్, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** మల్కాజిగిరి పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్‌రెడ్డికే ఓటు వేసి గెలిపించాలని ఉప్పల్ నియోజకవర్గం ఆ పార్టీ ఇంఛార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. సునీత మహేందర్‌రెడ్డి గెలుపుతోనే దేశానికి మలుపు సాధ్యమన్నారు. దేశానికి రాహుల్ గాంధీ ప్రధాని కావాలంటే మల్కాజిగిరి పార్లమెంట్ నుంచి సునీత మహేందర్‌రెడ్డిని గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు. బుధవారం రామంతాపూర్ డివిజన్ ఇందిరానగర్ లో సునీత మహేందర్‌రెడ్డి గెలుపు కోసం ఉప్పల్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు పాదయాత్ర చేపట్టారు. ఇంటింటికి తిరుగుతూ సునీత మహేందర్‌రెడ్డి హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. పదేళ్ల బీజేపీ పాలనలో దేశంలో అభివృద్ధి మాటే లేకుండా పోయిందన్నారు. సంక్షేమ పథకాలు కనుమరుగయ్యాయన్నారు. కార్పొరేట్ శక్తుల కోసమే బీజేపీ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. పేద, మధ్య తరగతి ప్రజల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రతినిధి తౌఫిక్ ,సుర్వి మురళి గౌడ్, డివిజన్ అధ్యక్షులు రఫీక్, తవిడబోయిన గిరిబాబు ,జాలీల్పాశ, రామంతాపూర్ డివిజన్ ఇంచార్జి వెంకటేశ్వర్ రెడ్డి, తెల్కల మోహన్ రెడ్డి, వల్లపు శ్రీకాంత్ యాదవ్, బొక్క సురేష్, ఉదయ్ భాస్కర్ గంగపుత్ర, సందీప్, సతీష్ గౌడ్, ఉపేందర్ రెడ్డి, నామ్ రాజి రెడ్డి, గరిక సుధాకర్, బాబు రావు, సతీష్ గౌడ్, జిల్లు, సుధాకర్, అలీమ్, సత్తి అన్న, ముత్యాల జంగయ్య, జంగయ్య, a.సంధ్య రాణి, శోభ అంభిక, మధు భాస్కర్ పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను.. అసెంబ్లీలో వినిపించేందుకే ఎన్నికల్లో పోటీ






**కొత్తపేట, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** ప్రజా సమస్యలను అసెంబ్లీలో వినిపించేందుకే తాను ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని కొత్తపేట నియోజకవర్గం జైభారత్ నేషనల్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సత్యాల అరుణ కిరణ్ అన్నారు. బుధవారం తన మిత్రులు, అభిమానులు, వెంట రాగా కిరణ్ కొత్తపేట ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్ట్ గా తాను ఇప్పటికే నియోజకవర్గంలో పలు సమస్యలను వెలికి తీసి పరిష్కారానికి కృషి చేసానని అన్నారు. విలేకరిగా ఎన్నో సమస్యలను బయటపెట్టిన కిరణ్ ఎన్నికల్లో పోటీ చేయాలని ఎంతోమంది ప్రతిపాదన చేయడంతో, ప్రజల కోరిక మేరకే తాను రాజకీయాల్లోకి ప్రవేశించానని తెలిపారు. సిబిఐ మాజీ జాయింట్ డైరెక్టర్, జైభారత్ నేషనల్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ తనను గుర్తించి, ఆయనే స్వయంగా బీఫామ్ ఇచ్చి పోటీ చేయాలని ప్రోత్సాహించారని తెలిపారు. కొత్తపేట నియోజకవర్గంలో రాజకీయాలు నువ్వు తప్పితే నేను అన్న రీతిలో కొంతమంది వ్యక్తులకే పరిమితమై, ఒక విధమైన ఖాళీ ఏర్పడిందని, దానిని కొత్త వారితో భర్తీ చేయవలసిన అవసరం ఉందన్నారు. అందుకోసమే తాను అభ్యర్థిగా నామినేషన్ వేసానని తెలిపారు. ఈ ఎన్నికల్లో ప్రజలు తనను గెలిపిస్తే కొత్తపేట నియోజకవర్గం అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని ప్రమాణం చేశారు. టార్చ్ లైట్ గుర్తు పై ఓటు వేసి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## అమరవీరుల.. స్థూపం వద్ద చేర్చకు రావాలి





### సిద్దిపేట ఎమ్మెల్యే మాజీ మంత్రి హరీష్ రావ్

**సంగారెడ్డి, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు పరచడంలో విఫలం చెందారని సిద్దిపేట ఎమ్మెల్యే మాజీ మంత్రి హరీష్ రావ్ అన్నారు. బుదవారం సంగారెడ్డి రెడ్లాస్ హెూటల్ నందు పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగష్టు 15 తేది లోపు రైతులకు రుణమాఫీ చేయాలని, చేయక పోతే ముఖ్యమంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి తొండి పంచాయితి తప్ప ప్రజలకు ఓరగా బెట్టింది ఏమి లేదని తెలిపారు. ఆరు గ్యారంటీ రాష్ట ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా నని అన్నారు. మళ్ళీ ఎన్నికల్లో పోటీ చేయనని తెలిపారు. పదవులు ముఖ్యం కాదని తెలిపారు. సంక్షేమ పథకాలు అమలు విషయంలో అమర వీరుల స్థూపం వద్ద చర్చకు వస్తానని రేవంత్ రెడ్డి రావాలని పిలుపు నిచ్చారు. రెండు లక్షల రుణమాఫీ మహాలక్ష్మి పథకం కళ్యాణ లక్ష్మి పథకం క్రింద తులం బంగారం రైతు బరోసా 15 వెలు ఆర్థిక సహాయం రైతు పంటలకు 500 బొనస్ వ్యవసాయ కూలీలకు 12 వెలు చేయూత పథకం లో రెండు వేల పించన్ నాలుగు వెలు పెంచి ఇస్తామని నిరుద్యోగ యువతకు 4000 వేలు ఇస్తామని హామీలు ఇచ్చి మోసం చేస్తున్నారనీ నేటికీ అమలు కావడం లేదని పేర్కొన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు జహీరాబాద్ ఎంపి అభ్యర్థి గాలి అనిల్ కుమార్ జెడ్పీ చైర్మన్ మంజు శ్రీ జైపాల్ రెడ్డి పట్నం మాణిక్యం కాసాల బుచ్చిరెడ్డి మామిళ్ళ రాజేందర్ కొండల్ రెడ్డి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఊపందుకున్న నామినేషన్ల ఘట్టం

### నేటితో ముగియనున్న గడువు
### మెదక్, జమీరాబాద్‌లలో
### బిఆర్ఎస్ అబ్బర్థుల నామినేషన్లు

**హైదరాబాద్,ఏప్రిల్24(నిఘా న్యూస్):** ఎన్నికల నామినేషన్ల ఘట్టం గురువారంతో ముగియనుంది. దీంతో అభ్యర్థులు నామినేషన్లు వేసే పనిలో పడ్డారు. కొందరు మరోమారు సెట్లను సమర్పిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని 17 లోకసభ స్థానాలకు నాలుగో విడత ఎన్నికల్లో భాగంగా మే నెల 13న పోలింగ్ జరగనుండటంతో.. నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతున్నది. ఈ నెల 18 మొదలైన నామినేషన్‌లకు రేపటితో గడువు ముగియనుంది. గడువు ఒక్కరోజే ఉండటంతో పెద్ద సంఖ్యలో నామినేషన్‌లు దాఖలవుతున్నాయి. బుధవారం మెదక్ లోకసభ స్థానానికి బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రాంరెడ్డి సెట్ 1 నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా వెంకట్రాంరెడ్డి వెంట సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్, బీఆర్ఎస్ నేత పుష్ప నాగేష్ యాదవ్ ఉన్నారు. జహీరాబాద్ లోకసభ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ నామినేషన్ దాఖలు చేశారు. పార్టీ నాయకులు, అనుచరులతో కలిసి సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయానికి వెళ్లిన గాలి అనిల్ కుమార్.. ఎన్నిలక రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా అభ్యర్థి అనిల్ కుమార్ వెంట బీఆర్ఎస్ కీలక నేత, రాష్ట్ర మాజీ మంత్రి హరీశ్‌రావు, జిల్లా పరిషత్ చైర్మన్ మంజుశ్రీ రెడ్డి ఉన్నారు. తెలంగాణలోని 17 లోకసభ స్థానాలకు నాలుగో విడత ఎన్నికల్లో భాగంగా మే 13న పోలింగ్ జరగనుంది. ఈ క్రమంలో బీఆర్ఎస్ మెదక్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి మాజీ కలెక్టర్, వెంకట్రామ్ రెడ్డి బుధవారం ఉదయం నంగునూర్ మండలం, కొనాయి పల్లి వెంకటేశ్వరా స్వామి దేవాలయంలో స్వామి పాదాల వద్ద నామినేషన్ పత్రాలు పెట్టీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. నామినేషన్ పత్రాలను కొనాయిపల్లి ఆలయంలో పెట్టీ ప్రత్యేక పూజలు చేశామని, ప్రజల ఆశీర్వాదంతో గెలుపొందుతామని ఆశాభావం వ్యక్తం చేశారు. మెదక్ ప్రజల కుటుంబ సభ్యుడిగా ఉంటానని, ప్రజల సేవకు అంకితం అవుతానని చెప్పారు. ఎన్నికల ప్రచారంలో తాను ఇచ్చిన హామీలు అమలు చేస్తానని, వెంకటేశ్వర స్వామి ఆశీర్వాదం తీసుకున్న దేవుడిపై సాక్షిగా ప్రమాణం చేసి చెబుతున్న.. ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటానని వెంకట్రామ్ రెడ్డి స్పష్టం చేశారు. రూ. 100 కోట్లతో ఫంక్షన్ హాల్, పేదలకు విద్య అందిస్తామన్నారు. మెదక్ పార్లమెంటు అభ్యర్థిగా ఘనవిజయం సాధిస్తానని వెంకట్రామ్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత కలెక్టర్‌గా పనిచేసే అవకాశం తనకు రావడం అదృష్టమని వెంకట్రామ్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకే తాను మెదక్ ఎంపీగా పోటీ చేస్తున్నానన్నారు. కలెక్టర్‌గా మెదక్ ఉమ్మడి ప్రాంత అభివృద్ధికి ఎనలేని కృషి చేశానని, ఇకపై రాజకీయాల్లోనూ పేదలకు సేవ చేస్తానని వెంకట్రామ్ రెడ్డి ప్రకటించారు.

## మత విద్వేషాలను రెచ్చగొట్టేలా మోడీ వ్యాఖ్యలు

### అవి పూర్తిగా రాజ్యాంగ విరుద్ధం
### కరీంనగర్ ఎంపి అభ్యర్థి వినోద్ కుమార్

**కరీంనగర్,ఏప్రిల్24(నిఘా న్యూస్):** ఎన్నికల ప్రచారంలో భాగంగా బీజేపీ మత విద్వేషాలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తోందని కరీంనగర్ ఎంపి అభ్యర్థి వినోద్ కుమార్ మండిపడ్డారు. మోదీ ప్రధానమంత్రిగా మత వివక్షతో కూడిన వ్యాఖ్యలు చేయడం దారుణమన్నారు. మోదీ వ్యాఖ్యలు రాజ్యాంగ విరుద్ధమని మండిపడ్డారు. ఇలాంటి వ్యాఖ్యలు చేసేవారిపై అనర్హత వేటు వేయాలన్నారు. ఇందిరాగాంధీ హయాంలో కూడా 'ఇందిర అంటే ఇండియా.. ఇండియా అంటే ఇందిరా' అనుకున్నారని, అధికారం ఎప్పటికీ శాశ్వతం కాదని వ్యాఖ్యానించారు. కరీంనగర్ లోక్‌సభ నియోజకవర్గ పరిధిలో బోయినపల్లి వినోద్ కుమార్ జోరుగా ప్రచారం చేస్తున్నారు. ఉదయం, సాయంత్రం రోజూ రెండు పూటలా ఆయన ప్రచారం కొనసాగుతోంది. బుధవారం ఉదయాన్నే వేములవాడ పట్టణంలో మార్నింగ్ వాకర్స్‌తో వినోద్ కుమార్ మాట్లాడారు. ఈ లోక్‌సభ ఎన్నికల్లో తనను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు. కరీంనగర్ ప్రజలు గతంలో బండి సంజయ్‌కి బావోద్వేగంతో ఓట్లు వేశారని, ఐదేళ్లు ఎంపీగా ఉండి ఆయన ఐదు రూపాయలు కూడా తేలేదని వినోద్‌కుమార్ విమర్శించారు. అందుకే నియోజకవర్గ ప్రజలు ఈసారి సంజయ్‌కు ఓటు వేయొద్దని నిర్ణయించుకున్నారని చెప్పారు. గర్భిణులకు పాలు, గుడ్లు ఇస్తున్నామని బీజేపీ వాళ్లు పోస్టర్‌లు వేసుకున్నారని, ఆ పథకం జవహర్‌లాల్ నెహ్రూ అంగన్‌వాడీల ద్వారా అమలు చేసినప్పటి నుంచే ఉందని అన్నారు. వంద రోజుల ఉపాధి హామీ పనులకు నిధులు ఇస్తున్నామని చెబుతున్నారని, దాని గురించి మన చట్టంలోనే ఉందని వినోద్ కుమార్ వ్యాఖ్యానించారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి ముగ్గురు, బీజేపీ నుంచి నలుగురు ఎంపీలు గెలిచి రాష్ట్రానికి తెచ్చిందేమీ లేదని అన్నారు. తాను పార్లమెంట్ సభ్యుడిగా గెలిచి తెలంగాణ సమస్యలపై 553 సార్లు ప్రశ్నలు అడిగానని, కొత్తపల్లి-మనోహరాబాద్ రైల్వే లైన్ సిరిసిల్ల వరకు తీసుకువచ్చానని, జాతీయ రహదారులు కూడా తీసుకువచ్చానని చెప్పారు. గోదావరి జలాలను అచ్చంపల్లి ద్వారా తమిళనాడు తరలిస్తాం అంటున్నారని, దాంతో మనకు అన్యాయం జరుగుతుందని అన్నారు. తాను మట్టి పనికైనా మన ఊరి వాడిగా ఉంటానని అన్నారు. ప్రజలు బాగా ఆలోచించి పనిచేసే తనకు అవకాశం కల్పించాలని కోరారు.

## భువనగిరి కాంగ్రెస్ అభ్యర్థి నామినేషన్

### కిరణ్ కుమార్ రెడ్డి నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు



**వలిగొండ, ఏప్రిల్ 24(నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా చామల కిరణ్ కుమార్ రెడ్డి తన నామినేషన్ పత్రాలను భువనగిరి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి హనుమంత్ కి అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొన్నారు.

## గరుడ వాహనంపై సీతారామస్వామి ఊరేగింపు..



**గంభీరావుపేట, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** ఆధ్యాత్మిక క్షేత్రానికి ఆనవాళ్లయినటువంటి గంభీరావుపేట మండల కేంద్రంలో శ్రీరామనవమిని పురస్కరించుకొని శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం అనంతరం బ్రహ్మోత్సవాలు కన్నుల పండువగా బ్రహ్మాండంగా జరుగుతున్నాయి. ప్రతిరోజు ఉదయం సాయంత్రం సుదర్శన హోమం నిర్వహించి రోజుకో వాహనం మీద సీతరామస్వామి వారి ఊరేగింపు భక్తులకు దర్శనం, కోరిన వారికి కొంగు బంగారంగా నిలిచి అందరికీ ఆనందాన్ని, సంతోషాన్ని కలిగించ్చినటువంటి అపూర్వమైన దేవత మూర్తి ధర్మమూర్తి శ్రీరామచంద్రమూర్తి ఈ ప్రాంతంలో తెలంగాణ ప్రాంతంలో భారత దేశంలో ఎక్కడ లేని విధంగా 710 సంవత్సరాల నుండి వెలుగుతున్న అఖండ దీపం అనేక రాష్ట్రాల నుండి వచ్చి భక్తులు దర్శనం చేసుకొని పునీతులు అవుతున్నారు. అయోధ్య రామయ్య భద్రాద్రి రామయ్య దర్శనం ఎంత అనుభూతిని కలిగిస్తుందో గంభీరావుపేటలో ఉన్నటువంటి సీతారామచంద్రస్వామి సమేత రామచంద్ర మూర్తి దర్శనం అంతే ఆనందాన్ని, ఆహ్లాదాన్ని, తన్మయత్వాన్ని కలిగిస్తుంది. 8వ రోజు గరుడసేవపై పురవీధుల గుండా తప్పుడు తప్పులతో ఒగ్గుడోలు వాయిద్యాల మధ్య స్వామివారి భక్తులకు దర్శనమిచ్చారు.మహిళలు పెద్ద ఎత్తున మంగళహారతులతో స్వామివారికి స్వాగతం పలికారు. అలాగే 9వ రోజు రథోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు.

## యోగా ఫలితాలలో స్వప్న అద్భుత ప్రతిభ



**కరీంనగర్, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** హర్యానా రాష్ట్రానికి చెందిన ప్రసిద్ధ చౌదరి రన బీర్ సింగ్ ప్రభుత్వ విశ్వవిద్యాలయం, నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్ చే గుర్తించబడిన అడ్వాన్స్‌డ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ నిర్వహించిన యోగా మెడిటేషన్ సర్టిఫికేట్ కోర్సు ఫలితాలలో స్వప్న అద్భుతమైన నైపుణ్యం ప్రదర్శించి ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా చేతన ఫౌండేషన్ ఫర్ మెంటల్ హెల్త్ అధ్యక్షులు, పునరావాస వృత్తి నిపుణులు, స్పెషల్ ఎడ్యుకేటర్ స్వప్న కు ఆర్గనైజింగ్ సెక్రటరీ మధు హన్స్, కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీ శర్మ యోగ, ధ్యానం అభ్యాసంలో అద్భుతమైన నైపుణ్యాన్ని ప్రదర్శించినట్లు ధృవీకరణ పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చేతన సైకాలజికల్ ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్ లో జరిగిన సమావేశంలో స్వప్న ను ప్రముఖ పునరావాస మనస్తత్వవేత్త డా. అట్ల శ్రీనివాస్ రెడ్డి అభినందించారు.

## ఆగస్టు 17లోపు... రుణమాఫీ చేయకపోతే రాజీనామాకు సిద్ధమా



**ఖమ్మం, ఏప్రిల్ 24(నిఘా న్యూస్):** ఆగస్టు 15 కాదు, ఆగస్టు 17 లోపు రెండు లక్షల రైతు రుణమాఫీ చేయకపోతే రాజీనామాకు సిద్ధమా అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మాజీ మంత్రి హరీష్ రావు సవాల్ విసిరారు. బుధవారం ఖమ్మం నగరంలోని సీక్వెల్ రీస్టార్ట్ లో బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపు కోసం విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హరీష్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.నిజంగా నా సవాల్ స్వీకరించేందుకు ఎల్లుండి హైదరాబాద్‌లోని అమరవీరుల స్థూపం వద్ద ఉదయం 10 గంటలకు వచ్చి ప్రమాణం చేయాలని ఆయన సూచించారు. ఆగస్టు 15 లోపు రైతులకు రుణమాఫీ చేస్తే తాను ఎమ్మెల్యేగా రాజీనామా చేసి రాజకీయాలను తప్పుకుంటామని, ఒకవేళ రుణమాఫీ అమలు చేయకపోతే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేస్తావా అని సవాల్ విసిరారు.

### ఆర్థిక నేరగాళ్లకు...

# కొమ్ముగాస్తున్న బిజెపి ప్రభుత్వం

- పేదల పక్షాన ప్రశ్నించే గొంతుక ఎర్రజెండా
- ఎర్ర జెండా బలపడితేనే శ్రామికవర్గానికి మనుగడ
- కార్మిక చట్టాల పరిరక్షణ ఉద్యమ దినంగా 'మేడే' నిలవాలి
- మేడే స్ఫూర్తి సదస్సులో ఎమ్మెల్యే కూనంనేని




**కొత్తగూడెం, ఏప్రిల్ 24(నిఘా న్యూస్):** పేదల పక్షాన నిలబడి వారి హక్కు సాధనకై పాలకులను నిలదీసే బలమైన గొంతుక ఎర్ర జెండా అని, ఎర్ర జెండా ఎంత బలపడితే పేదలకు, శ్రామిక వర్గానికి సరైన న్యాయం జరుగుతుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసుఫ్, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె.సాబీర్ పాషా పునరుద్ఘాటించారు. మేడే వారోత్సవాల ప్రారంభం సందర్భంగా సిపిఐ, ఏఐటీయూసీ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్ నందు వట్టికొండ వంగ వెంకట్, వట్టికొండ మల్లికార్జున్ రావు, ఎస్ వి రమణమూర్తి అధ్యక్షతన జరిగిన "మేడే స్ఫూర్తి సదస్సు"లో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. 1986లో అమెరికాలోని చికాగో నగరంలో ఎనిమిది గంటల పనివిధానంకోసం జరిగిన సమ్మె ఉద్యమంలో పాలకులు, యాజమాన్యం జరిపిన కాల్పుల్లో మరణించిన కార్మికుల రక్తంతో తడిసిందే ఈ ఎర్రజెండా అని పేర్కొన్నారు. దేశ సంపద, కార్మిక చట్టాల పరిరక్షణ ఉద్యమ దినంగా దేశ వ్యాప్తంగా మేడేను జరుపుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జి. వీరాస్వామి, నరాటి ప్రసాద్, జె.గట్టయ్య, రాములు, రాము, వాసిరెడ్డి మురళి, కంచర్ల జమలయ్య, మునిగడప వెంకటేశ్వర్లు, పోరెడ్డి శ్రీనివాసరెడ్డి, గౌనె మని, సుధాకర్, శేషగిరి రావు, కిష్టాఫర్, ఎర్రగాని కృష్ణ, లక్ష్మీనారాయణ, భరణి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పంచగ్రామాల భూ సమస్యకు శాశ్వత పరిష్కారం

### సింహాచలం రైతులకు భీమిలి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు హామీ



**సింహాచలం, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న సింహాచలం పంచగ్రామాల భూ సమస్యకు రాబోయే కూటమి ప్రభుత్వంలో శాశ్వత పరిష్కారం తీసుకువస్తామని భీమిలి అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు చెప్పారు. భూ సమస్య కారణంగా వేలాది మంది ఇళ్లు మరమ్మతులు చేసుకోలేక, క్రయ విక్రయాలు చేయలేక పడుతున్న ఇబ్బందులు తనకు తెలుసునని అన్నారు. ఈ విషయం తన మేనిఫెస్టోలో అత్యంత ప్రాధాన్యాంశమని వెల్లడించారు. సింహాచలంలోని పాత అడివివరం, విజినిగిరిపాలెం, లండగరువు గ్రామాలకు చెందిన 100 మంది రైతులు తమ కుటుంబాలతో సహా బుధవారం టిడిపిలో చేరారు. వారందరికీ గంటా శ్రీనివాసరావు పసుపు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వైసీపీ ప్రభుత్వం సమస్యకు పరిష్కారం చూపించడంలో ఘోరంగా విఫలమైందని ఆయన చెప్పారు. 98వ వార్డు కార్పొరేటర్ పిసిని వరాహ నరసింహం ఆధ్వర్యంలో లండ పెద్ద శ్రీను, మజ్జి కోటేశ్వరరావు, లండ వెంకట్రావు, మజ్జి అప్పల నాయుడు సహా 100 రైతు కుటుంబాలు పద్మనాభం ఎన్నికల ప్రచారంలో ఉన్న గంటాను కలిసి భూ సమస్య గురించి వివరించారు.

భూ వివాదం పరిష్కారంలో అందరికీ ఆమోద యోగ్యమైన ఫార్ములాను అమలు చేస్తామని రైతులకు భరోసా ఇచ్చారు. గంటా హామీ పట్ల రైతులు సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో 98 వ వార్డు అధ్యక్షుడు పంచదార్ల శ్రీనివాస్, జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి లండ శ్రీనివాస్, 98 వ వార్డు తెలుగుదేశం పార్టీ కార్యదర్శి బంటుబిల్లి వరాహ నరసింహం తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభానికి నోచుకోని గోడౌన్

### కోటి ఇరవై తొమ్మిది లక్షలతో కట్టిన గోదాం



**కరీంనగర్, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలం ఊటూర్ గ్రామములో మీడియాతో ఊటూర్ పిఎసిఎస్ డైరెక్టర్లు మాట్లాడుతూ ఊటూరు సొసైటీ ఆధ్వర్యంలో ఊటూరు గ్రామంలో గోదాంను అప్పటి మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, కేడీసీసీ అధ్యక్షులు కొండూరి రవీందర్ రావు చేతుల మీదుగా అంచనా విలువ లేకుండానే 2021లో శంకుస్థాపన చేసిన అనంతరం.పని మొత్తం కోటి ఇరవై తొమ్మిది లక్షలతో వేయముతో వెచ్చించనట్లు లెక్కలు చూపించి ఇప్పటి వరకు కూడా గోదాం ను ప్రారంభించక పోవడం విడ్డూరంగా మారిందని రైతులు ఆరోపిస్తున్నారు.రైతుల ఆరోపణ మేరకు పాలకవర్గం లోని కొంత మంది డైరెక్టర్లు లెక్కలలో అవకతవకలు జరిగాయాని తెలుసుకొని వెంటనే అధికారులకు పిర్యాదు చేయగా వెంటనే అధికారులు స్పందించి సొసైటీ రికార్డులను స్వాధీనం చేసుకొని నాలుగు నెలలు గడిచిన రికార్డు లు అధికారుల దగ్గర ఉండడం ప్రశ్నర్థకంగా మారింది. దీని పై ప్రముఖ దిన పత్రిక లో వరుస కాదనలు ముద్రించిన కూడా అధికారులు అధికారులు నిమ్మకు నిరేత్తినట్లుగా చూస్తున్న అధికార యంత్రాంగం. కానీ ఎందుకు ప్రారంభిస్తలేరో వారికే తెలువాలి. ఈ సందర్భంగా డైరెక్టర్లు మాట్లాడుతూ మధ్యవర్తి తీసుకువచ్చిన ఇతర రాష్ట్రాల నుండి నాటు వేసే కూలీలకు గత సంవత్సరం నుండి రెండ్డు పసల్లు ఖరీఫ్, రబి సీజనకు దాదాపుగా యాబై ,అరవై మందిని ఆ గోదాంలో, డైరెక్టర్లకు తెలియకుండానే అందులో ఉంచారని అంటే ఖాళీగా ఉంటేనే కదా వాళ్ళకి ఇచ్చింది అని డైరెక్టర్లు తీవ్రంగా అధ్యక్షులు చేసిన వ్యాఖ్యలను డైరెక్టర్స్ ఖండిస్తున్నారు. ఒకవేళ లక్షల విలువచేసే సొమ్ము వడ్లు ఉన్నప్పుడు వేరే ప్రైవేట్ వ్యక్తులను ఎందుకు ఉంచుతారని ఆరోపిస్తున్నారు. మంచి దాన్యమైతే అరవై ఐదు, నుండి డే బ్బయి వరకు వస్తాయని డైరెక్టర్స్ చెప్పుతున్నారు. ఓవర్ డ్యూ లిస్ట్ ఇవ్వడములేదని కొంత మంది రైతుల దగ్గర ఓ బడా లీడర్ బినామీ లోన్ తీసుకొని కట్టడం లేదని రైతులు మా దగ్గరికి వచ్చి చెప్పారని, రైతుల ఇంటికి పాక్స్ సిబ్బంది పోతే వారి కుటుంబ సభ్యులు తెలుసి ఆశ్చర్యానికి గురవుతున్నారని, మేము ఆ లోన్ తీసుకోలేదని మాకు సంబంధం లేదని కుటుంబ సభ్యులకు చెప్పుతున్నారు. వారికి ఆ బడా లీడర్ ఈ సీజన్ వడ్ల పైసలు వచ్చినాక చెల్లిస్తానని చెప్పాడని డైరెక్టర్లకు చెప్పారట. ఇట్టి విషయాన్ని మా ప్రతినిధి సంఘ సీఈఓను వివరణ కోరగా వడ్లు తక్కువగా ఉన్నాయి కాబట్టి వారికి ఇచ్చామని చెప్పడం విడ్డూరం ఎందుకు ప్రారంభించలేదని అడగగా అది పలకవర్గానికే తెలుసని చెప్పడం కొస మెరుపు.గత నాలుగు మాసలా క్రితం సొసైటీలో భారీ స్థాయిలో అవకతవకలు జరిగాయని జిల్లా అధికారులకు డైరెక్టర్లు పిర్యాదు చేస్తే అధికారులు కాలయాపన చేస్తున్నారని తక్షణమే పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి సంఘ సభ్యులకు రైతులకు న్యాయం చేయాలని డైరెక్టర్లు కోరారు.

## మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి నామినేషన్



**ఉప్పల్, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా,షామిర్ పేట లోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మల్కాజిగిరి రిటర్నింగ్ ఆఫీసర్ కలెక్టర్ కు మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి నామినేషన్ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన నామినేషన్ దాఖలు చేసిన ర్యాలీలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ విజయం దాదాపు ఖరారు అయిందన్నారు. తాము మెజార్టీ కోసమే కార్యకర్తలు నాయకులు కృషి చేయాలని పేర్కొన్నారు. నామినేషన్ దాఖలు చేసిన కార్యక్రమానికి రాగిడి సతీమణి రాగిడి రజిని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూరి మల్లారెడ్డి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ,కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కే.పి వివేకానంద్ తదితరులు హాజరయ్యారు.

## తెలంగాణ ఇంటర్ ఫలితాలు వెల్లడి

### ఫస్టియర్‌లో 60.01 శాతం, సెకండియర్‌లో 64.19 శాతం ఉత్తీర్ణత మళ్లీ బాలికలదే పైచేయి

**హైదరాబాద్,ఏప్రిల్24(నిఘా న్యూస్):** తెలంగాణలో ఇంటర్మీడియట్ పరీక్షల ఫలితాలు వెల్లడయ్యాయి. బుధవారం ఉదయం 11 గంటలకు నాంపల్లిలోని ఇంటర్మీడియట్ బోర్డు కార్యాలయంలో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, బోర్డు కార్యదర్శి శృతి ఓజా ఇంటర్ ఫలితాలను వెల్లడించారు. ఇంటర్మీడియట్ ఫస్ట్, సెకండ్ ఇయర్స్‌కు సంబంధించిన ఫలితాలను ఒకేసారి విడుదల చేశారు. ఫస్టియర్‌లో 60.01శాతం, సెకండియర్‌లో 64.19శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఫస్టియర్ పరీక్షలకు మొత్తం 4.78 లక్షల విద్యార్థులు హాజరుకాగా.. 2.87లక్షల మంది ఉత్తీర్ణులయ్యారు. సెకండియర్ పరీక్షలకు మొత్తం 5.02 లక్షల మంది హజరవగా.. 3.22 లక్షల మంది పాసయ్యారు. ఎప్పటిలాగే ఈసారి కూడా బాలుర కంటే బాలికలదే పైచేయిగా ఉంది. బాలికల కేటగిరీలో ఫస్టియర్‌లో 68.35 శాతం మంది ఉత్తీర్ణత సాధించగా.. బాలుర కేటగిరీలో కేవలం 51.5 శాతం మంది మాత్రమే ఉత్తీర్ణులయ్యారు. సెకండియర్ బాలికల కేటగిరీలో 72.53 శాతం మంది ఉత్తీర్ణులు కాగా.. బాలుర కేటగిరీలో 56.1 శాతం మంది మాత్రమే ఉత్తీర్ణత సాధించారు. ఇక జిల్లాల వారీగా చూసుకుంటే ఇంటర్ ఫస్టియర్ ఫలితాల్లో రంగారెడ్డి జిల్లా 71.7 శాతం ఉత్తీర్ణతతో ప్రథమ స్థానంలో ఉండగా.. మేడ్చల్ జిల్లా 71.58 శాత ఉత్తీర్ణతతో ద్వితీయ స్థానంలో, ములుగు జిల్లా 70.01 శాతం ఉత్తీర్ణతతో తృతీయ స్థానంలో నిలిచాయి. అదేవిధంగా సెకండ్ ఇయర్ ఫలితాల్లో 82.95 శాతం ఉత్తీర్ణతతో ములుగు జిల్లాకు ప్రథమ స్థానం, 79.31 శాతం ఉత్తీర్ణతతో మేడ్చల్ జిల్లాకు ద్వితీయ స్థానం, 77.63 శాతం ఉత్తీర్ణతతో రంగారెడ్డి జిల్లాకు తృతీయ స్థానం దక్కాయి. ప్రథమ స్థానం, 79.31 శాతం ఉత్తీర్ణతతో మేడ్చల్ జిల్లాకు ద్వితీయ ఝూ స్థానం, 77.63 శాతం ఉత్తీర్ణతతో రంగారెడ్డి జిల్లాకు తృతీయ స్థానం దక్కాయి.

## ప్రతిపక్షాలను వేధించడమే లక్ష్యం

### పోలీస్ రాజ్యం నడిపిన జగన్ టీడీపీ నేత బోండా ఉమా విమర్శలు

**విజయవాడ,ఏప్రిల్24(నిఘా న్యూస్):** రాష్ట్రంలో ఐదేళ్లు పోలీసు వ్యవస్థను అడ్డం పెట్టుకుని ప్రతిపక్ష పార్టీలు నేతలు, కార్యకర్తలను ఇబ్బందులు పెట్టారని టీడీపీ నేత బోండా ఉమా విమర్శించారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు పవన్ కళ్యాణ్ వంటి నాయకులను పోలీసులు వేధించారన్నారు.ఎన్నికల షెడ్యూల్ వచ్చాక, నామినేషన్‌లు వేశాక కూడా పోలీసులు అరాచకాలు ఆగలేదన్నారు. తాడేపల్లి ప్యాలెస్ ఒత్తిడితో కొంతమంది పోలీసులు టీడీపీ అభ్యర్థులపై అనేక కేసులు పెట్టారన్నారు. తప్పుడు కేసులు పెట్టారనేందుకు తానే ఉదాహరణ అని చెప్పుకొచ్చారు. సీఎం పరిధిలో పోలీసులు లేరనే విషయం కూడా తెలియదా అని ప్రశ్నించారు. ఎన్నికల సంఘం ఆదేశాలతో పోలీసులు పనిచేయాలన్నారు. సజ్జల, మరో గొట్టంగాడు చెప్పాడని తమపై అక్రమ కేసులా అంటూ విరుచుకుపడ్డారు. నిన్న ఇద్దరు పోలీసు ఉన్నతాధికారులపై ఎన్నికల సంఘం చర్యలు తీసుకుందన్నారు. పోటీ చేసే అభ్యర్థులకు ఎన్నికల నియమావళి వర్తిస్తుందని తెలిపారు. వైసీపీ కండువా కప్పుకుని పనిచేసే పోలీసులపై ఫిర్యాదు చేస్తామని.. చట్టానికి, నిబంధనలకు విరుద్ధంగా పని చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. నార్త్ ఏసీపీ డి.యన్.ఎ ప్రసాద్, సీఐ దుర్గా ప్రసాద్‌లు వైసీపీకి అనుకూలంగా పని చేస్తున్నారని ఆరోపించారు. 'వెల్లంపల్లి పోస్టలు వేపించారని స్వామి భక్తి చూపుతున్నారు. మమ్మల్ని అన్యాయంగా ఇబ్బందులు పెడుతున్నారు. మా వాళ్లు ఎక్కడైనా కనిపిస్తే తప్పుడు కేసులు పెడుతున్నారు. పోటీలో ఉన్న నేను ప్రచారానికి అనుమతి ఇవ్వాలని అర్జీ పెట్టాం. ఏసీపీ, సీఐలు అనుమతి రిజక్ట్ చేస్తున్నట్లు ఆర్ఓకి చెప్పారు. నేను స్వేచ్ఛగా ప్రచారం చేసుకునే వీలు లేకుండా చేశారు. అడిగితే పనికిమాలిన కారణాలు, ఆంక్షలు పెడుతున్నారు. ఏ సమయంలో ఏ వీధిలో ఎవరి ఇంటి ముందు ఉంటారో సమయం చెప్పాలంట. ఎన్నికల ప్రచారంలో చెప్పిన సమయం ప్రకారం ప్రచారం నడుస్తుందా? నా రాజకీయ జీవితం లో ఇటువంటి నిబంధన ఎప్పుడూ చూడలేదయ, వినలేదు. దేశం మొత్తం లో కూడా పోటీ చేసే అభ్యర్థిగా రాత్రి తొమ్మిది వరకు ప్రచారం చేసుకోవచ్చు. నాకు పోలీసు పర్మిషన్ లేదని నా ప్రచారం ఆపడం దుర్మార్గం కాదా? వెల్లంపల్లికి ఈ నిబంధనలు వర్తించవా? సమయం వారికి పట్టదా?. ఇప్పటికే ఈ ఏసీపీ, సీఐలపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశాం. ఈరోజు కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని కలిసి మరోసారి ఆధారాలతో ఫిర్యాదు చేస్తున్నాం అని బోండా ఉమా వెల్లడించారు.

**OCI CARD MISSING**

**I, MANTRI SHYAM**
**S/o CHANDRA SHEKHAR RAO** (late),
R/o 2-2-12/6/A,Plot no 205, Krishna Teja Residency,DD Colony, Amberpet, Hyderabad, 500013.
I have lost my Original Overseas Citizen Of India Card No.A042932 while Walking near Puri Jagannath Temple, Road no 12, Banjara Hills, Hyderabad on 11th April 2024, Anybody found please inform.
**9030444540, 9133538883.**

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com